16 . 12. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 196 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



## కేంద్రం నుండి ప్రత్యేక నిధులతో పంచాయతీల అభివృద్ధికి కృషి

- నూతన సర్పంచ్ లను అభినందించిన ఎమ్మెల్యే పాయిల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 15:** బీజేపీ రాష్ట్ర నాయకుల సహకారంతో కేంద్రం నుండి ప్రత్యేక నిధులను తెప్పించి జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

### ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు



**అమ్మాన్,డిసెంబర్15( వెలుతురు):** భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

### 17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్

### ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

**హైదరాబాద్,డిసెంబర్ 15 వెలుతురు:** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల






## మేడారం సమ్మక్క, సారక్కలను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

**ములుగు జిల్లా వెలుతురు డిసెంబర్ 15:** సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,రాష్ట్ర మంత్రి సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఆదేశించారు మంత్రి సీతక్క వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,పూజారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# హౌసింగ్ బోర్డు భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- లీజు భూములు, షాపుల రెగ్యులరైజేషన్ కు అవకాశం
- ఇంటి పక్కనే ఉన్న వంద గజాల్లోపు స్థలాల విక్రయాలకు గ్రీన్‌సిగ్నల్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 15 :** హౌసింగ్ బోర్డు భూములు పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అంగుళం భూమి కూడా అన్యాక్రాంతం కావడానికి వీల్లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. హౌసింగ్ బోర్డు భూములపై సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ బోర్డు భూముల లీజు, అగ్రిమెంట్లు, కోర్టు కేసులు, అద్దెలు తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఒకవైపు భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే మరో వైపు లీజు, కమర్షియల్, అద్దెలు, రెగ్యులరైజేషన్ తదితర అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిజాం కాలం నుంచి 115 సంస్థలకు హౌసింగ్ బోర్డు భూములను



## నిర్మల్ నియోజకవర్గంలో 80 మంది బీజేపీ సర్పంచుల విజయం.

- బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు గొప్ప విజయాన్ని చేకూర్చిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి...

**నిర్మల్ వెలుతురు డిసెంబర్ 15:** నిర్మల్ నియోజకవర్గంలో 128 సర్పంచి స్థానాలకు గాను 80 మంది బిజెపి సర్పంచ్



## సీయం రేవంత్ రెడ్డి పనితీరుకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం - మంత్రి జూపల్లి

- కాంగ్రెస్ పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం
- కొల్లాపూర్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా
- 50 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్

## గ్రామీణ ఉపాధి చట్టం రద్దుకు యత్నం?

### దాని స్థానే కొత్త బిల్లుకు రూపకల్పన




**న్యూఢిల్లీ,డిసెంబర్15( వెలుతురు):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీని స్థానంలో గ్రామీణులకు ఉపాధి కోసం కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు

# జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

### హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్

### నేడు విచారణ జరపనున్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 15 వెలుతురు:** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో




అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను

# గాయకుడు బాలు అందరివాడు

- మన తెలుగవాడు కావడం గర్వకారణం
- స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
- బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు



**హైదరాబాద్,డిసెంబర్ 15 వెలుతురు:** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

### 58 అడుగుల విగ్రహం ఏర్పాటు

### సంస్మరణ సభలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబర్ 15 వెలుతురు:** రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు







చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు

## గ్రామీణ ఉపాధి చట్టం రద్దుకు యత్నం?

చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్‌సభ సభ్యులకు అందించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో తీసుకొచ్చారు. ఇప్పుడు దాన్ని రద్దు చేసి కొత్తగా.. వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ బిల్లు, 2025ను తీసుకు రానున్నట్లు సమాచారం. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధిని సాధించే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధికి హామీని ఇవ్వడంతో పాటు సంపన్న, సుస్థిర గ్రామీణ భారత్‌ను సాధించడం వంటి లక్ష్యాలను కొత్త చట్టంలో ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. ఇటీవలే గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును.. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చిన సంగతి తెలిసిందే. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్‌ఆర్‌ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కేంద్రం నుండి ప్రత్యేక నిధులతో పంచాయతీల అభివృద్ధికి కృషి



పాయల్ శంకర్ అన్నారు. రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 54 మంది గెలుపొందడంతో సోమవారం వారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గ్రామీణ ప్రాంత ప్రజలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి, పెద్ద ఎత్తున సర్పంచులుగా గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన సర్పంచ్ లు ఎలాంటి తారతమ్యాలు లేకుండా పంచాయతీ పరిధిలోని ప్రజలందరి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పంచాయితీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్ ఎన్నికల్లో సైతం ప్రజలందరూ బిజెపి అభ్యర్థులను బలపరచాలని పిలుపునిచ్చారు. ఓడిన అభ్యర్థులు సైతం ఎలాంటి అధైర్యానికి గురికా వద్దని ప్రజాసేవలో ఉండాలని సూచించారు. గెలుపు కోసం రాత్రింబగళ్ళు కష్టపడ్డ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం నుండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 3 వేల కోట్ల రూపాయలు మంజూరు కానున్నాయని తెలిపారు. అధికార పార్టీ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కొన్నిచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరు కుమ్మకైనప్పటికీ ప్రజలు బిజెపి బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. దయాకర్. సంతోష్ . కార్తీక్. . సన్నీ జోగు రవి దినేష్ మాటోలియా. లాలా మున్నా. దత్తు. పాల్గొన్నారు.

## సీయం రేవంత్ రెడ్డి పనితీరుకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

**కొల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 15:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చిన్నంబావిలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నభిన్నమైందని, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ధ్వజమెత్తారు. ప్రజల సంతోషమే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన హామీల్ని కూడా ప్రభుత్వం అతి త్వరలోనే అమలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమ, సమర్థతతో పార్టీపై, ప్రభుత్వంపై ప్రజల్లో గట్టి నమ్మకం, విశ్వాసం ఏర్పడిందనడానికి ఈ పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శమని పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్నినిలబెట్టుకుందని అన్నారు. 50 చోట్ల (3 స్వతంత్రులను కలిపి) అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు గెలుపొందగా, 28 స్థానాల్లో బీజేపీ, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మద్ధతుదారులు అత్యధిక స్థానాలు స్వాధీనం చేసుకోవడంతో నియోజకవర్గంపై ఆయన పట్టు నిలుపుకున్నారు. ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలనే లక్ష్యంతో మంత్రి ముందస్తుగానే గెలుపు గుర్రాలను అభ్యర్థులుగా ఎంపిక చేశారు. సర్కార్ ప్రవేశపెట్టిన పథకాలపై విస్తృత ప్రచారం చేస్తూ.. అధికార పార్టీ మద్దతుదారులు విజయం సాధిస్తే అభివృద్ధి సులభమవుతుందన్న మంత్రి జూపల్లి మాటలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు.

సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

# హౌసింగ్ బోర్డు భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

లీజుకు ఇవ్వడం జరిగిందని, ఇందులోప్రధానంగా ఇనిస్ట్యూషన్స్, రెసిడెన్షియల్, కమర్షియల్, స్కూల్స్, టెంపుల్స్ తదితరాలు ఉన్నాయని , ఏడు స్థలాలకు సంబంధించి కోర్టు కేసులు, అలాగే అద్దెబకాయిలు ఉన్నాయని అధికారులు మంత్రి గారికి వివరించారు. లీజు అగ్రిమెంట్ పునరుద్దరణ చేసుకోని సంస్థలకు హౌసింగ్ బోర్డు తరపున లేఖలు రాసి వాటి రెగ్యులరైజేషన్‌కు అవకాశం ఇవ్వాలని అధికారులకు సూచించారు.దరాష్ట్రంలో హౌసింగ్ బోర్డుకు వివిధ ప్రాంతాల్లో 301 కమర్షియల్ షాపులు ఉండగా 2007లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన అవకాశం మేరకు 14 మంది షాపులు కొనుగోలు చేయగా మిగిలిన 287 షాపులకు గాను 62 షాపులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయని , హౌసింగ్ బోర్డు నిబంధనల ప్రకారం ప్రతి షాపు యజమాని ప్రతి ఏడాది 10శాతం అద్దెను పెంచుతూ షాపును రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని అయితే ఈ నిబంధన అమలు కాకపోవడంతో షాపు యజమానుల నుంచి హౌసింగ్ బోర్డుకు కోట్లాది రూపాయిలు రావలసి ఉందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రస్తుతం షాపులు నిర్వహిస్తున్నవారు ఆ షాపులను కొనుగోలు చేయడానికి ముందుకువస్తే మార్కెట్ ధర ప్రకారం విక్రయించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. అలాగే షాపు నిర్వహణకు అనువుగా లేకపోతే ఆ స్థలాన్ని వేలంలో విక్రయించాలని సూచించారు. కోర్టు కేసులలో ఉన్న భూములు హౌసింగ్ బోర్డుకు చెందేలా పటిష్టమైన వాదన వినిపించేలా ప్రత్యేకంగా అడ్వకేట్‌ను నియమించుకోవాలని సూచించారు. హౌసింగ్ బోర్డు గతంలో కేటాయించిన ఇండ్లకు పక్కనే ఉన్న వంద గజాల లోపు స్థలాలను ఆఇంటి యజమానికి ఆసక్తి ఉంటే విక్రయించాలని అలాగే గతంలో ఇంటి కోసం హౌసింగ్ బోర్డు కేటాయించిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోనివారికి ఇప్పుడు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించాలని, పక్కనే ఉన్న వంద గజాల లోపు స్థలాన్ని కూడా కొనుగోలు చేసుకుంటే మొత్తం స్థలానికి రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. మార్కెట్ ధర, సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ కార్డు విలువ వంద గజాల లోపు స్థలాల వివరాలు, రిజిస్ట్రేషన్ కాని ప్లాట్ల వివరాలు, రిజిస్ట్రేషన్ చేసుకొని పక్కనే ఉన్న వంద గజాలలోపు స్థలాన్ని అడుగుతున్నవారి వివరాలు తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక తయారుచేయాలని అధికారులకు సూచించారు. వీటన్నింటిపై క్యాబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు ఎండీ విపి గౌతమ్, సీఈ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు పోరాడారని తెలిపారు. ఆయన ఆత్మార్పణంతో రాష్ట్రం రగిలిపోయిందని గుర్తు చేశారు.తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు పోరాటం చేశారన్నారు. తన పోరాటంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. 1952లో మద్రాస్‌లోని బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారు.58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి చనిపోయారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఆయన మృతితో తెలుగు తమ్ముళ్లు బయటకు వచ్చి పోరాడారు. దీంతో తెలుగువాళ్లకు ప్రత్యేక రాష్ట్రం ఇస్తామని అప్పటి ప్రధాని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన రోజును స్మరించుకుంటున్నాం. త్యాగం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులను గౌరవించుకోవడం మన సంప్రదాయం. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం 6.8 ఎకరాలు కేటాయించాం. 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచిన భవనాన్ని స్మారక కేంద్రంగా మారుస్తాం. పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. తెలుగు ప్రజల ఆస్తి అని చంద్రబాబు అన్నారు.ఇదిలావుంటే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

**- వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**

**- నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్ 15 వెలుతురు :**

రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ÷నాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి పరిశుద్ధ నిర్వహణ నుంచి మొదలుకొని పచ్చదనం వరకు తాగునీటి సరఫరా వరకు అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థకు కేంద్రం నుంచి అనేక అంశాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీలు ఉత్తమ జిల్లా పరిషత్తులు అవార్డులను దక్కించుకున్నాయని అన్నారు.

## నిర్మల్ నియోజకవర్గంలో 80 మంది బీజేపీ సర్పంచుల విజయం.

అభ్యర్థులు గెలుపొందడం సంతోషంగా ఉందని, ఇంత పెద్ద విజయాన్ని చేకూర్చిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నిర్మల్ ఎమ్మెల్యే , బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ అన్నారు. నిర్మల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల పై సోమవారం రోజున ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించి మాట్లాడారు. నిర్మల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఆశాజనకమైన ఫలితాలు వచ్చాయని , నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన 80 మంది బీజేపీ సర్పంచులు అభినందనీయులన్నారు. గ్రామాల్లో పార్టీ బలంగా విస్తరిస్తుందని , కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా బలంగా విశ్వసించారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్ళుగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని తెలిపారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు.

## గాయకుడు బాలు అందరివాడు

గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (÷ూఖ అరజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## వాసాలమర్రిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

**- అధికారుల తీరుపై బిఆర్ఎస్ అభ్యర్థి ఫిర్యాదు**

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 15 వెలుతురు:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఎన్నికల అధికారుల తీరుతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయారు. వాసాలమర్రిలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఓటు మిస్ అయ్యింది. దీంతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సమాన ఓట్లు పోలయ్యాయి. దీంతో ఎన్నికల అధికారులు టాస్ వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని విజేతగా ప్రకటించారు. వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 1236 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 14 చెల్లనివి పోగా 3 నోటాకు పడ్డాయి. దీంతో పోటీలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులకు చెరో 609 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండో వార్డులో 119 ఓట్లు పోలయ్యాయి. కానీ కౌంటింగ్ సమయంలో 118 బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఎన్నికల అధికారులు చూపించారు. దీంతో ఆ ఓటు గురించి అడగ్గా ఎన్నికల అధికారులు పట్టించుకోలేదు. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చాయని చెబుతూ.. టాస్ వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని విజేతగా నిర్ణయించారు. అయితే మరుసటి రోజు కౌంటింగ్ జరిగిన రూమ్ దగ్గరకు వెళ్లి చూడగా.. గది కిటికీ బయట మిస్సైన ఓటు లభించింది. అందులో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికి ఓటు నమోదు కావడం గమనార్హం. దీంతో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉషారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని.. లభించిన ఓటు, అన్ని ఆధారాలతో జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదుచేశారు.

## అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

**- ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి గారిని కోరిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 15:** కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆరు రోజుల క్రితం హైద్రాబాద్ లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ కు ఢిల్లీ వెళ్లి ప్రత్యేకంగా ప్రధాని నరేంద్ర మోడీ గారిని కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కానీ బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎందుకు కలవడం లేదని లింగంగౌడ్ ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకురావాలని అన్నారు.

## వంచనగిరి పులిబిడ్డ గిరిగిస్తే గురి తప్పదు







**గీసుగొండ వెలుతురు డిసెంబర్ 15:** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్థానిక సర్పంచ్ ఎలక్షన్ల సందర్భంగా తన మాటను నిలబెట్టుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఇచ్చిన మాట ప్రకారం తన సొంత మండలం గీసుగొండలో సత్తా చాటారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను మరియు వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.

## స్థానికంలో కాంగ్రెస్‌నే గెలిపించండి

**- పలు ప్రాంతాల్లో మంత్రి వివేక్ ప్రచారం**

**ఆదిలాబాద్,డిసెంబర్15( వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. డిసెంబర్ 17న జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జైపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి వివేక్ క్యాంపెయినింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తోన్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అని అన్నారు. 10 ఏండ్లుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇచ్చామని చెప్పారు. జైపూర్ పవర్ ఎ÷-లాంట్?లో కొత్తగా 800 మెగా వాట్ల పవర్ ఎ÷-లాంట్?ను నిర్మించనున్నారని.. అందులో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చెన్నూర్లో ఏటీసీ సెంటర్?ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిందన్నారు. ప్రతీ ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలిపారు.

## యాసింగికి సనిపడా యూరియా

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్,డిసెంబర్15( వెలుతురు):** జిల్లాలో ప్రస్తుతం యాసంగి సీజన్ పంటల సాగుకు సరిపడా యూరియా, ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. యూరియా కోసం రైతులు రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. అలాగే దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం సుద్దులం సహకార సంఘం ఎరువుల గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్.. ఎరువుల పంపిణీపై ఆరా తీశారు. యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాకు 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, క్రమం తప్పకుండా ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత తలెత్తకుండా చూస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసీల్దార్ సతీష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు

- **అభివృద్ధి,సంక్షేమానికి పట్టం కడుతున్నారు**
- **వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్ కు దోఖా లేదు**
- **ప్రతి పక్షాల విమర్శలకు ప్రజల తీర్పు చెంపపెట్టు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తున్నది**
- **కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు**
- **మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:** పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కనగల్ మండలం దోరపల్లి గ్రామం సర్పంచ్ గా గెలుపొందిన బక్క ఎల్లమ్మ సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపల్లి వీరసేనారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్ ఎల్లమ్మను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి,సంక్షేమానికి ప్రజలు పట్టం కడుతున్నారనీ అన్నారు. ప్రజల్లో స్పందన చూస్తుంటే వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్ కు దోఖా లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష బిఆర్ఎస్,బీజేపీ పసలేని ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం,సన్న వడ్లకి బోనస్,ఉచిత బస్సు,200యూనిట్ల ఫ్రీ విద్యుత్,500 గ్యాస్ సిలిండర్, మహిళలకు చేయూత, విద్యా, వైద్యానికి పెద్దపీట వంటి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం ప్రజల్లో ఆదరణ చూరగొన్నదని అన్నారు. ప్రతి పక్షాల విమర్శలకు ప్రజల తీర్పు చెంపపెట్టు లాంటిదని మంత్రి అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తున్నదనీ,తెలంగాణ రైసింగ్ నినాదంతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నదని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి శంకర్, మన్నెం శ్రీనివాస్, భైరగోని దుర్గయ్య , మన్నెం మల్లేష్, మాధగోని సైదులు, బక్క రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌లోని ఇన్‌కాయిస్‌ను సందర్శించిన యునెస్కోలో భారత రాయబారి



**హైదరాబాద్ వెలుతురు 2025, డిసెంబర్ 15:** హైదరాబాద్‌లోని భారత జాతీయ మహా సముద్ర సమాచార కేంద్రం (ఇన్‌కాయిస్)ను యునెస్కోకు ప్యారిస్‌లో భారత రాయబారిగా, శాశ్వత ప్రతినిధిగా వ్యవహరిస్తున్న శ్రీ విశాల్ వీ శర్మ ఈ రోజు సందర్శించారు. ఇది భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఈ పర్యటనలో భాగంగా సినాప్స్ ల్యాబ్ (సినర్జిస్టిక్ ఓషియన్ అబ్జర్వేషన్ అండ్ ప్రిడిక్షన్ సిస్టమ్)ను ఆయన పరిశీలించారు. హిందూ మహాసముద్రం, పసిఫిక్ ద్వీప ప్రాంత దేశాలకు ముందస్తు సునామీ హెచ్చరికలను, సముద్రంలో వాతావరణ అంచనాలను ఈ కేంద్రం అందిస్తుంది. ఇన్‌కాయిస్ అధికారులతో రాయబారి సమావేశమయ్యారు. మహాసముద్ర పరిశీలన, అంచనాలు, విపత్తు ముప్పు నివారణకు సంబంధించి విస్తరిస్తున్న సంస్థ పరిధి, చేపడుతున్న కీలక కార్యకలాపాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. భారత్‌లో ముందస్తు సునామీ హెచ్చరికలు, సన్నద్ధతకు సంబంధించిన జాతీయ నోడల్ ఏజెన్సీగా ఇన్‌కాయిస్ పనిచేస్తుంది. అలాగే ప్రాంతీయ సునామీ సేవా కేంద్రంగా, యునెస్కో అంతర ప్రభుత్వ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐవోసీ)కు అంతర్జాతీయ శిక్షణ కేంద్రంగా పని చేస్తోంది. 1960లో ఏర్పాటైన ఈ ఐవోసీ.. సముద్ర విజ్ఞాన శాస్త్రంపై నిర్దేశిత ఆదేశాన్ని కలిగి ఉన్న ఏకైక యూఎన్ సంస్థ. ఇది సముద్ర విజ్ఞాన శాస్త్రంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందిస్తుంది. ప్రజల జీవితాలను, జీవనోపాధిని, సముద్ర పర్యావరణ వ్యవస్థను సంరక్షించే విధంగా సముద్ర శాస్త్రాన్ని సేవా రూపంలోకి మారుస్తుంది. యునెస్కోలో ఐవోసీ అధిపతి, నార్వే విదేశాంగ శాఖ మాజీ మంత్రి విదర్ హెల్గేసన్ గత నెలలో ఇన్‌కాయిస్‌కు చేపట్టిన పర్యటనను సమన్వయం చేయడంలో రాయబారి శర్మ కీలకపాత్ర పోషించారు. ఇది అంతర్జాతీయ మహాసముద్ర శాస్త్ర రంగంలో పెరుగుతున్న భారత్ భాగస్వామ్యాన్ని, నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం ఐవోసీ-ఐఎన్‌డీఐవో ప్రాంతానికి ఉపాధ్యక్ష స్థానంలో భారత్ ఉంది. మహాసముద్ర పరిశీలన సామర్థ్యాలను మెరుగుపరచుకొనేందుకు ఐవోసీ-ఐఎన్‌డీఐవో ప్రాంతాలకు ప్రత్యేకంగా ఉపగ్రహం అనే భావనకు రాయబారి శర్మ మద్దతు తెలిపారు. అలాగే సముద్ర విజ్ఞాన శాస్త్ర రంగంలో మరింత మంది యువ నిపుణులను తయారు చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణన్ నాయర్, ఐవోసీ-ఐవోటీఎంఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి రామారావు, గ్రూపు డైరెక్టర్ డాక్టర్ సుధీర్ జోసెఫ్‌తో సహా ఇన్కాయిస్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెనుకబడిన ఆదిలాబాద్ పట్టణం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది

- **మరిన్ని కేంద్రం నిధులతో ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది**
- **ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 15:** వెనుకబడిన ఆదిలాబాద్ పట్టణం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని, మరిన్ని కేంద్రం నిధులతో ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, ఆదిలాబాద్ లోని దస్నాపూర్ మైదానం నుండి ఇండస్ట్రీయల్ ఏరియా వైపుకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయింట్స్ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే 11 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అమృత పథకం కింద 300 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందని, మరో 600 ఓట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన వివిధ గ్రామాలు, వార్డుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధి కోసం ఎయిర్పోర్ట్ కు తీసుకురావడం జరుగుతోందని, అదేవిధంగా ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ పనులు సైతం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పలువురు బిజెపి నాయకులు. భరత్ సంతోష్ నగేష్ జోగులవి సంతోష్ దాము భీం సన్ రెడ్డి సాయి శివ సచిన్ కార్తీక్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చంపే కుట్రకు కేంద్రం తెరలేపింది

- **పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ఉద్దేశం**
- **అందుకే పథకం పేరులోనూ, అమలు విధానంలోనూ మార్పులు చేస్తోంది**
- **పేదలను, రాష్ట్రాలను శిక్షించేలా నూతన బిల్లు**
- **కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి**
- **డిమాండ్ చేసిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మను, అమలు విధానాన్నీ మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును "వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) : %ఎదీ-+ =ూవీ +%"గా మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో, ఆ బిల్లును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆమె మండిపడ్డారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని ఆరోపించారు. చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించాల్సి ఉన్నప్పటికీ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏ సంవత్సరంలోనూ 42 రోజులకన్నా ఎక్కువ పనిదినాలు కల్పించలేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది చట్ట ఉల్లంఘనకు సమానమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ పథకానికి ప్రతి ఏడాది నిధుల్లో భారీ కోత విధిస్తూ పేదల ఉపాధి హక్కును కేంద్రం కాలరాస్తోందని ఆమె మండిపడ్డారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా తెలంగాణను పేర్కొంటూ, గత ఏడాది రాష్ట్రంలో 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితం చేశారని వెల్లడించారు. రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన న్యాయమైన నిధుల వాటాను కేంద్ర ప్రభుత్వం సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో కబళిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇదే సమయంలో ఉపాధి హామీ పథకంలోనూ 40 శాతం భారం రాష్ట్రాలపై మోపడం పూర్తిగా అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులతో, బాధ్యతాయుతంగా కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క డిమాండ్ చేశారు.

## కామారెడ్డి జిల్లాలో దారుణం

- **గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం**
- **ఓడిన సర్పంచ అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి**
- **దాడిలో పలువురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు**

**కామారెడ్డి,డిసెంబర్ 15( వెలుతురు):** తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. అప్పుడే కక్షలు కార్పణ్యాలు బయటపడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమాతో బరిలోకి దిగిన అనేక మంది ఆశలు అడియాశలుగా మిగిలిపోయాయి. సర్పంచ్ ఎన్నికల కోసం భారీగా డబ్బులు వెచ్చించి ప్రచారాలు నిర్వహించారు. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. ఇంత చేసినా కూడా కొంతమందిని మాత్రమే సర్పంచ్ పీఠం వరించింది. మరికొందరు గెలుస్తామని ధీమాగా ఉన్నవారు సైతం ఓటమి చెందారు. ఇదిలా ఉండగా కొన్ని ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు కక్షలకు దారి తీశాయి. గెలిచిన అభ్యర్థులపై ఓడిన అభ్యర్థులు దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే కామారెడ్డిలో మాత్రం అంతా రివర్స్ అయ్యింది. గెలిచిన అభ్యర్థికి చెందిన బంధువులు.. ఓడిపోయిన అభ్యర్థిపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని సోమార్‌పేటలో ఎన్నికల కక్షలు భగ్గుమన్నాయి. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి బాలరాజును గెలిచిన సర్పంచ్ తమ్ముడు ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురుకు గాయపడ్డారు. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పాపయ్య తమ్ముడు చిరంజీవికి, ప్రత్యర్థి బాలరాజు వర్గంతో గొడవ జరిగింది. చిన్న గొడవ కాస్తా చిలికి చిలికి గాలివానగా మారింది. ఆవేశంతో ఊగిపోయిన గెలిచిన అభ్యర్థి తమ్ముడు.. బాలరాజును ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఓడిన అభ్యర్థి బాలరాజుతో పాటు గంజి భారతి, బాలమణి, స్వరూప, పద్మ సత్యవ్వలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సంపాదకీయం..

# బిజెపి స్వయంకృతం !




పంచాయితీ ఎన్నికల్లో బిజెపి చతికిల పడింది. వచ్చిన సీట్లను చూసి మురిసిపోతై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. కనీసం మూడో స్థానంలో ఉండాల్సిన సంఖ్యలో కూడా సర్పంచ్ పదవులను గెల్చుకోఏక పోయింది. ఈ క్రమంలో ఇక కాషాయ పార్టీ బలపడడం ఇప్పట్లో అసాధ్యమన్న భావన వస్తోంది. ప్రజలు మందలించినా, ప్రజలు ఛీత్కరించుకుంటున్నా..తెలంగాణ బిజెపిలో మార్పు కానరావడం లేదు. అధికార కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా పార్టీ ప్రస్థానం సాగుతోంది. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా చెప్పుకోదగ్గ రీతిలో రాష్ట్రానిక నిధులు విడుదల జరగడం లేదు. పనులు సాగడం లేదు. ఇది గత పుష్కరకాలంగా ఇలాగే సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు బిజెపిని ఎందుకు నమ్ముతారన్నది గమనించడం లేదు. పక్కన ఎపిలో బిజెపి నేతలు కేందరం నుంచి అనేక పనులు రాబట్టుకుంటున్నారు., ప్రాజెక్టులను సాధిస్తున్నారు. కానీ తెలంగాణలో కనీసం రోడ్లకు దిక్కులేదు. కంటోన్మెంట్ భూములల బదలాయింపుకు ఇప్పటికీ పేచీలు తప్పడం లేదు. రాష్ట్రం ఏదైనా కోరితే కొర్రీలు తప్ప మరోటి కానరావడం లేదు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఏడుగురు ఎంపిలు ఉన్నా లాభం కనిపించడం లేదు. అందుకేనేమో బిజెపి పని తీరుపై ఇటీవల ప్రధాని మోడీ గట్టిగానే హెచ్చరించారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు పార్టీకి ఉన్నా బలమైన పార్టీగా ఉంటూ.. రాష్ట్రానికి ఎంతో చేయవచ్చు. అలాగే ఓబిసి మోర్చా నేతగా మరో రాజ్యసభ ఎంపి లక్ష్మణ్ కూడా ఉన్నారు. వీరంతా కాంగ్రెస్‌ను తిట్టిపోయడం తప్ప మరో పని పెట్టుకోలేదు.

దీనికితోడు అంతర్గత కుమ్ములాటలు గతంలో ఎప్పుడూ లేనంతగా కనిపిస్తు న్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విమర్శలకే పరిమితం అవుతున్నారు. ప్రజలను అకకున చేర్చుకునే పనులేవీ కనిపించడం లేదు. దాదాపు ఐదేళ్ల క్రితం జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠానికి చేరువగా వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, అప్పుడు ఒకటి రెండు సీట్లకు పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ అవతరించింది. ఆ తర్వాత బండి సంజయ్ నాయకత్వంలో మరింత దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో శాసనసభ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వాన్ని మార్చారు. ఎందుకు మార్చారో తెలియదు. కానీ అప్పటి నుంచి పార్టీ దూకుడు తగ్గింది. ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడింది. అధికారంలోకి వస్తామనుకున్న బిజెపిని ప్రజలు పక్కన పెట్టారు. ఇప్పుడ సర్పంచ్ ఎన్నికల్లో కూడా గట్టిగా బుద్ధి చెప్పారు. రెండువిడతల్లో కలిపి స్వతంత్రులకు వచ్చిన స్థానాలు కూడా రాలేదు. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికలో డిపాజిట్ కోల్పోయారు. అయినా వారిలో పరివర్తన కానరావడం లేదు. ఆత్మపరిశీలన చేసుఓవడం లేదు. దీనికితోడు బండి, ఈటెల మధ్య అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు మరొక కారణంగా పార్టీ అడుగులు ముందుకు పడడం లేదు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో వివిధ పార్టీలకు చెందిన బలమైన నాయకులను బీజేపీలో చేర్చుకున్నారు. దీంతో భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో శాసనసభకు ఎన్నికలు రావడం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించడం జరిగింది. దీంతో ఎందుకనో ప్రజలు బిజెపి పట్ల నమ్మకాన్ని కోల్పోయారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారన్న వార్తలు బలంగా ప్రసారం కావడంతో బిజెపికి ఎదురుదెబ్బలు తప్పడం లేదు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బిజెపి స్వయంకృతాపరాధం తప్ప మరోటి కాదు.. ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి చెందిన బలమైన నాయకులను బీజేపీ కేంద్ర నాయకత్వం ఎన్నికల బరిలోకి దించింది. దీంతో కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది స్థానాలను పార్టీ గెలుచు కోగలిగింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి కష్టాలు మొదలయ్యాయి.

నివురుగప్పిన నిప్పులా పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు పార్టీని దెబ్బతీశాయి. గ్రేటర్ హైదరాబాద్ లో పార్టీ మొదటి నుంచీ బలంగా ఉండేది. ఎమ్మెల్యే రాజాసింగ్ లాంటి వారు ఇదే విషయమై నిలదీస్తున్నా కేంద్ర నాయకత్వం పట్టించుకోలేదు. ఆయనను పార్టీలో కొనసాగించేందుకు ఎవ్వరు కూడా ప్రయత్నించలేదు. అందుకే బిజెపి బలం 8 నుంచి ఏడుకు పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున లబ్ది పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయడంలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా కూడా పనిచేయడం లేదు. ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ పార్టీలో ఛరిష్మా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ కూడా బీజేపీ తన పట్టును ప్రదర్శించలేక పోయింది. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పనితీరు పేలవంగా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల తర్వాత పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనడానికి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. తిరువనంతపురంలో గెలిచిన బిజెపి తెలంగాణలో మాత్రం చతికిల పడింది. ఇందుకు పార్టీ నేతల లోపభూయిష్ట విధానాలే కారణంగా చూడాలి.

## 3911 స్థానాల్లో గెలిచింది 6.5 శాతం

- కేవలం 236 స్థానాల్లోనే విజయం
- రెండు, మూడు జిల్లాల్లోనే ప్రభావం
- తక్కువ స్థానాలతో బిజెపికి ఘోర పరాభవం



**హైదరాబాద్,డిసెంబరు15( వెలుతురు):**

తెలంగాణ పంచాయతీ పోరులో కమలం వాడిపోయింది. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి పల్లెల్లో మాత్రం పట్టుకోల్పోయింది. గ్రామ పంచాయతీలకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన సీట్లలో కనీసం సగం కూడా సాధించలేక ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. తొలి విడతలో దారుణంగా ఓటమిపాలైన బిజెపి కేవలం 189 పంచాయతీల్లో గెలుపొందింది. రెండో విడతలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలు జరిగిన 3,911 స్థానాల్లో కేవలం 236 స్థానాల్లో (6.5 శాతం) మాత్రమే బిజెపి మద్దతుదారులు విజయం సాధించగలిగారు.ఆదిలాబాద్, మంచిర్యాల మినహా మిగిలిన ఏ జిల్లాలోనూ బిజెపి కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. రెండు విడతల్లో ఆ పార్టీ కేవలం 435 స్థానాలతో సరిపెట్టుకున్నది. రెండు విడతల్లో స్వతంత్ర అభ్యర్థులు 1,161 స్థానాల్లో గెలుపొందారు. అందులో సగం కూడా బిజెపి కి రాకపోవడం కమలనాథుల దయనీయస్థితికి అద్దంపడుతున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గమైన కరీంనగర్‌తోపాటు ఎంపి ఈటల గతంలో ప్రాతినిథ్యం వహించిన హుజూరాబాద్‌లోనూ బిజెపి మద్దతుదారులు ఓటమిపాలవడం చర్చనీయాంశమైంది. మరో ఎంపి రఘునందన్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్న మెదక్‌లో కనీసపోటీ ఇవ్వక పోవడంతో బిజెపి ఉనికి ప్రశ్నార్థకమైంది. బిఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రత్యామ్నాయం తామేనని ఊదరగొట్టే బిజెపి రాష్ట్ర నేతల మాటలు కేవలం వట్టివేనని రెండు విడతల పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఖరారయిపోయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 30 శాతానికిపైగా ఓట్లు సాధించడం, 8 సీట్లలో గెలుపొందడం గాలివాటమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముమ్మందు తెలంగాణలో ఆ పార్టీ ప్రభావం నామమాత్రమేని పేర్కొంటున్నారు.

## కౌలు రైతులకు ఎపి ప్రభుత్వం శుభవార్త

- లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

**అమరావతి,డిసెంబర్ 15( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకుశుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్‌ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే పక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్దిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఏరోజైతే లోన్ తీసుకుంటున్నారో అప్పటి నుంచి ఏడాదిలోపు అసలుతోపాటు వడ్డీని తిరిగి చెల్లించాల్సి

## ప్రజా ధనం...ప్రజల ధర్మం...
## అవినీతి వ్యతిరేకంగా పౌరులు పోరాటం చేయాల్సిందే..!



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

ప్రజా ధనం అనేది ప్రభుత్వాల సొంత సంపద కాదు. అది కోట్లాది ప్రజల శ్రమ, చెమట, ఆశలు, ఆకాంక్షల సమాహారం. ఆ ధనాన్ని కాపాడటం కేవలం చట్టబద్ధమైన బాధ్యతగా కాకుండా ఒక నైతిక ధర్మంగా భావించినప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరు తెచ్చుకున్నప్పటికీ, ఆ ప్రజాస్వామ్యానికి ప్రాణమైన విలువలు మాత్రం తరచూ మసకబారుతున్నాయి. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకోసారి ఓటు వేయడం మాత్రమే కాదు. పారదర్శకత్వం, జవాబుదారీతనం, న్యాయం, అవినీతి రాహిత్యం, ప్రజా సంక్షేమమే దాని అసలు ఆత్మ. కానీ నేటి పాలన వాస్తవాలను గమనిస్తే, ఈ మూల సూత్రాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న భావన ప్రజల మనసుల్లో బలంగా విన పడుతోంది.

ఎన్నికల ప్రక్రియ నుంచే ప్రజాస్వామ్యంలో లోపాలు మొదలవుతున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా ఎన్నికల్లో గెలవలేని పరిస్థితులు ఏర్పడిన ఈ రాజకీయ వ్యవస్థలో, ఆ డబ్బు మూలాలపై ప్రశ్నలు తలెత్తడం సహజం. ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా ఖర్చు చేసే నాయకులు గెలిచిన తర్వాత ఆ ఖర్చును తిరిగి సంపాదించుకునే ప్రయత్నంలో అవినీతి మార్గాలను ఆశ్రయించకుండా ఉంటారా అనే సందేహం సామాన్య పౌరుడికి రావడం తప్పు కాదు. ఈ పరిస్థితుల్లో వ్యక్తిగత అభ్యర్థులే కాదు, మొత్తం వ్యవస్థే అవినీతికి బందీగా మారుతోందన్న వాస్తవాన్ని విస్మరించలేం.

అవినీతి ధర్మవిరుద్ధమని, చట్టవిరుద్ధమని తెలియని వారు ఈ దేశంలో లేరు. అయినా అది రోజురోజుకు విస్తరిస్తూనే ఉంది. దశాబ్దాలుగా అవినీతి నిర్మూలన కోసం చట్టాలు వచ్చాయి, కమిషన్లు ఏర్పడ్డాయి, దర్యాప్తు సంస్థలకు విస్తృతాధికారాలు ఇచ్చారు. అయినా ఫలితం ఆశించిన స్థాయిలో లేదు. ముఖ్యంగా రాజకీయ స్థాయిలో జరిగే అవినీతి చట్టాల పరిధికి దూరంగా ఉంటున్నదన్న భావన బలపడుతోంది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పట్టుబడినా, అది మొత్తం అవినీతిలో అతి చిన్న శాతమేనని చెప్పక తప్పదు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరకపోవడం, అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు పక్కదారి పడటం, ప్రతి పనికీ 'పర్సంటేజ్' వ్యవస్థ కొనసాగడంఇవి ఏవో వదంతులు కావు. దేశవ్యాప్తంగా బహిరంగంగా వినిపిస్తున్న నిజాలే. నిరుపేదల కోసం కేటాయించిన ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సంక్షేమ పథకాలు మధ్యలో దళారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. అధికారులు, రాజకీయ నాయకులు, మధ్యవర్తులు చేతులు కలిపి ప్రజా ధనాన్ని దోచుకుంటున్న దృశ్యాలు కొత్తవి కావు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వంలోని కీలక నేతలపై విచారణలు ప్రారంభమవుతాయి. కానీ ఆ విచారణలు ఎక్కువగా రాజకీయ ప్రతీకారాలకే పరిమితమవుతున్నాయి తప్ప, తుది దశలో శిక్షల వరకు వెళ్లడం చాలా అరుదు. కేసులు సంవత్సరాల తరబడి నడుస్తాయి. తీర్పు వచ్చే సమయానికి నిందితుల వయస్సు పెరుగుతుంది, రాజకీయ పరిస్థితులు మారిపోతాయి. జైలు శిక్ష పడినా, అది ప్రజల్లో నమ్మకం కలిగించే స్థాయిలో ఉండడం లేదు. న్యాయ ప్రక్రియ ఆలస్యం కావడం కూడా అవినీతికి ఒక రకమైన రక్షణగా మారుతోందన్న విమర్శలు సమంజసంగానే కనిపిస్తున్నాయి.

దేశవ్యాప్తంగా వెలుగులోకి వచ్చిన అనేక కుంభకోణాలు ఇదే వాస్తవాన్ని రుజువు చేస్తున్నాయి. ఉపాధ్యాయ నియామకాలు, గనుల లీజులు, మైనింగ్ ఒప్పందాలు, టెండర్లు, పరిశ్రమల అనుమతులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, రెవెన్యూ శాఖ, మున్సిపల్ వ్యవస్థుఏ విభాగాన్ని తీసుకున్నా అవినీతి ఛాయలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఎఎస్ అధికారులు మాత్రమే కాదు, న్యాయవ్యవస్థలోని కొందరు కూడా ఆరోపణల కిందికి రావడం ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. చట్టాన్ని అమలు చేయాల్సినవారే చట్టానికి అతీతులుగా మారితే, సామాన్యుడికి న్యాయంపై నమ్మకం ఎలా నిలుస్తుంది? అవినీతిని అరికట్టేందుకు ఏసిబి, సీబీఐ, ఈడీ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వేలాది మంది అధికారులను పట్టుకుంటున్నారు. కోట్లాది రూపాయలు స్వాధీనం అవుతున్నాయి. అయినా అవినీతి ఎందుకు తగ్గడం లేదు అన్న ప్రశ్నకు సమాధానం వ్యవస్థలోనే దాగి ఉంది. సమస్య వ్యక్తులకంటే పెద్దది. రాజకీయ అధికారమే అవినీతికి కవచంగా మారుతున్న చోట నిజాయితీ గల అధికారులు కూడా నిస్సహాయులవుతున్నారు. అనుమతులు లేవన్న పేరుతో, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అనేక దర్యాప్తులు మధ్యలోనే ఆగిపోతున్నాయి.

అయితే అవినీతి రహిత సమాజం అసాధ్యమైన కల కాదని గుర్తించాలి. కానీ ఆ మార్పు పై నుంచి మాత్రమే రావాలని ఆశించడం పొరపాటు. అసలు మార్పు కింది నుంచి, ప్రజల నుంచే రావాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషించాలి. చిన్ననాటి నుంచే పిల్లల్లో నీతి, నిజాయితీ, పౌర ధర్మం వంటి విలువలను బలంగా నాటాలి. లంచం ఇవ్వడం కూడా నేరమే అన్న అవగాహన ప్రతి పౌరుడిలో కలగాలి.

ప్రతి ఓటరు తన ఓటు విలువను అర్థం చేసుకున్న రోజే నిజమైన ప్రజాస్వామ్యం మొదలవుతుంది. తక్షణ లాభాల కోసం దీర్ఘకాల నష్టాలకు తలుపులు తెరవకూడదన్న చైతన్యం ప్రజల్లో పెరిగినప్పుడే అవినీతిపై పోరాటం ఫలిస్తుంది. అవినీతి రహిత భారతం ఒక్కరోజులో నిర్మించబడదు. కానీ ప్రతి ఒక్కరి చిన్న చిన్న నిజాయితీ అడుగులే ఒక పెద్ద సామాజిక విప్లవానికి బీజం వేస్తాయి. ప్రజా ధనాన్ని కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అయితే, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం పౌరుల ధర్మం. ఆ ధర్మాన్ని నిర్వర్తించాల్సిన సమయం ఇప్పుడే. మనం నిశ్శబ్దంగా ఉండటం కాదు, ప్రశ్నించటం నేర్చుకున్న రోజే ఈ దేశ భవిష్యత్తు నిజంగా మారుతుంది.

గతంలో తెలంగాణ రాష్ట్రంలో సరిహద్దు చెకోపోస్టుల వద్ద ఏసిబి అధికారులు జరిపిన ఆకస్మిక దాడు ల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రైవేట్ ఏజెంట్లను నియమించుకొని కొన్ని ప్రాంతాల్లో వసూళ్లు చేసుకొంటుంటే మరికొన్ని చెకోపోస్టుల వద్ద దేవుని సన్నిధిలో 'హుండి' పెట్టినట్లు ఏకంగా ఒక బాక్సు పెట్టి అందులో లారీ డ్రైవర్లు నేరుగా డబ్బులు వేసే ఏర్పాట్లు చేసిన వైనం ఏసిబి దాడుల్లో బయట పడింది. ఈ అవినీతి భాగోతం కేవలం కింది స్థాయిలో ఉద్యోగుల పరిధిలో జరుగుతుంటే నమ్మశక్యం కాదు. ఆ ఒక్క శాఖే కాదు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ,ఎక్సైజ్,విద్యాశాఖ, పోలీస్, పరిశ్రమల శాఖ, పొల్యూషన్ బోర్డ్, నీటిపారుదలశాఖ, ఖనిజ అభివృద్ధి శాఖ,ఆర్ అండ్ బి, జిహెచ్ఎంసి, %ఎ,వీ,ఙూ%, మున్సిపల్ శాఖ, దేవాదాయ శాఖ,తదితర శాఖల్లో అవినీతి తాండవిస్తున్నదనేది ఏసిబికి పట్టుబడుతున్న అధికారుల వద్ద దొరుకుతున్న వందల కోట్ల రూపాయలు చెప్పకనే చెబుతున్నాయి. ఏది ఏమైనా అవినీతి శృతిమించిపోతున్నది. ఉన్నత స్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుండి దాన్ని పారద్రోలడం అంతసులభం కాదు. ఇక

అవినీతి రహిత సమాజ నిర్మాణంలో విద్యావ్యవస్థే మూలస్థంభం అని చెప్పడం అతిశయోక్తి కాదు. చిన్ననాటి నుంచే విద్యార్థుల మనసుల్లో సత్యం-అసత్యం, నీతి-అవినీతి మధ్య తేడాను బోధించినప్పుడు, వారు విలువలతో నిండిన వ్యక్తులుగా ఎదుగుతారు.

నిజాయితీ, బాధ్యత, పౌర ధర్మం వంటి నైతిక బీజాలను విద్యాలయంలో నాటితే, అవి భవిష్య త్తులో సమగ్ర వ్యక్తిత్వంగా వికసిస్తాయి. అలా తీర్చిదిద్దబడిన విద్యార్థులే రేపటి సమాజాన్ని నడిపించే నిజాయితీ గల పౌరులుగానూ, నిబద్ధత కలిగిన అధికారులుగానూ, దేశానికి సేవచేసే నాయకులుగానూ అవతరిస్తారు.అవినీతి రహిత సమాజం ఒక కలలా కనిపించినా, ఆ కలను నిజం చేయడం అసాధ్యం కాదు. ఈ మార్పు ఒక్కరి కృషితో కాదు, కోట్లాది ప్రజల చైతన్యంతోనే సాధ్యం అవు తుంది. ప్రతి ఓటరులో నిజాయితీ, ప్రతి పౌరుడిలో బాధ్యత ప్రతిఫలించిన క్షణం నుంచే ఆ మార్పు ప్రారంభమవుతుంది. మనమందరం సమైక్యంగా సంకల్పించి ముందడుగు వేసినప్పుడే 'అవినీతి రహిత భారతం' దూరపు కలలా కాకుం డా సాకారమైన వాస్తవంలా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో చిన్న చిన్న అడుగులు వేస్తూ అవినీతి రహిత ఆలోచ నతో ముందుకు సాగితే, ఆ చిన్న చిన్న అడుగులే ఒక మహా విప్లవానికి నాంది అవుతాయి. రాబోయే తరాలకు నైతికతతో కూడిన సమాజాన్ని, సుపరిపాలనను అందించగలిగితే, వారు ప్రశాంతంగా గర్వంగా జీవించే అవకాశాన్ని పొందు తారు. అదే మనం కలిసికట్టుగా నిర్మించాల్సిన నిజమైన భవిష్యత్తు.

## రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్




**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 15:**
బిసి రిజర్వేషన్ల పై ఉన్న పరిమితి ఎత్తివేయాలని, బీసీలకు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజూల లింగం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఆడిన నాటకంలో బీసీలు బలి పశువులయ్యారని రిజర్వేషన్లకు అన్ని పార్టీలు అనుకూలమంటూనే వారు చేసే పనులు వారు చేస్తూ రిజర్వేషన్లను అడ్డుకున్నారని 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీలను అన్యాయానికి గురిచేశాయన్నారు. టిఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మీరు చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో చైర్మన్ గుజ్జ కృష్ణ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ వెంకట్ గౌడ్ బొల్లేపల్లి స్వామి ఉన్నారు

## పాత హయత్ నగర్ విలేజ్ హయత్నగర్ డివిజన్ లోనే ఉంచండి



**హయత్ నగర్ వెలుతురు డిసెంబర్ 15:**
కొత్త డివిజన్ లు ఏర్పాటు లో భాగంగా హయత్ నగర్ డివిజన్ లో నుంచి తొలగించిన తొట్ల బస్తీ , ఆనంద్ నగర్ , మాల బస్తీ , ముదిరాజ్ కాలనీ,ఫాతిమానగర్ కాలనీ తిరిగి కలపాలని సరైన బౌండరీస్ ఏర్పాటు చేయాలని హయత్నగర్ డివిజన్ లోని అన్ని పార్టీలలోని యూత్ నాయకుల ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బోడ శ్రవణ్ , నక్క రంజిత్ గౌడ్ , లింగం మనోజ్ ముదిరాజ్, రఘు , సుధాకర్ , ప్రభు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉషాకిరణ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పి. ఎం. ఆర్ జన్మదిన వేడుకలు



**సదాశివపేట వెలుతురు డిసెంబర్ 15:**
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు పి. ఎం. ఆర్ గణేష్ మండపం నందు పి. ఎం. ఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా బామిని రవి మాట్లాడుతూ పి. ఎం. ఆర్ ప్రజల మనిషి అని, వారి సేవలు అందరికి అందుతున్నాయని వారు తెలియ పరిచారు. రానున్న రోజుల్లో పీఎంర్ సంగారెడ్డి నియోజక వర్గానికి నాయకత్వం వహించాలని మా అందరి కోరిక అని ఇట్టి సందర్భంగా వారు తెలియ పరిచారు. ఇట్టి కార్యక్రమంలో చీలం సురేష్, బుసరెడ్డి పల్లి వెంకటేశం, నీలి శ్రీనివాస్, రాగం అనిల్, రాజు, నరేష్, నీలి శ్రీకాంత్, వేణు,మాలె శ్రీను, సంగమేశ్వర్, వినయ్, అనిల్, గుణాకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## లోయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాం నాయక్ గడప గడప ప్రచారం

- సర్పంచ్ ఎన్నికల్లో నన్ను దీవించి నా కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాం నాయక్



**మంచాల వెలుతురు డిసెంబర్ 15:**
మంచాల మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా లోయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాం నాయక్ గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రచారం చేసుకుంటూ ప్రజలను వేడుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతీరాం నాయక్ మాట్లాడుతూ ముందుగా లోయపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదా లు తెలుపుతూ 17వ తేదీ రోజు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో నాగుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మె జార్టీతో గెలిపించాలని మీడియా ద్వారా లోయపల్లి గ్రామ ప్రజలను కోరుకున్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిపిస్తే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో లోయపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభి వృద్ధిచేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను అన్నారు ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ నాయకులు కారింగ్ జంగయ్య గౌడ్ దండేట్ కార్ రామచంద్రి జానయ్య దోసపాటి దాసుగౌడ్ కావలి ధనంజయ ముదిరాజ్ చెరుకు సత్యనారాయణ గౌడ్ కొర్ర బాలు నాయక్ మిద్దె రమేష్ గౌడ్ మిద్దె నవీన్ గౌడ్ చెరుకు చిన్న జంగయ్య గౌడ్ బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

- ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి
- ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్
- ముఖ్యమంత్రి,ఆర్ అండ్ బి మంత్రి ఆదేశాల మేరకు ఫీల్డ్ విజిట్ చేసిన స్పెషల్ సిఎస్





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:**
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95% బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని,MEP 60%, ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70% శాతం పూర్తయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విధించిన గడువులోగా..2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ విజిట్ లో ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు, DEC ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఆరుట్లలో బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మనిపాటి శోభ కుమార్ కు మద్దతుగా బహిరంగసభ

- గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరుట్ల గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాం
- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్





**మంచాల వెలుతురు డిసెంబర్ 15:**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆరుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి బిజెపి పార్టీ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి శోభ కుమార్ కు మద్దతుగా భారీ బహిరంగ సభ బి అర్ ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ అధ్యక్ష తన నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లే ష్ బిజెపి పార్టీ జిల్లా నాయకుడు దాన్నే భాషయ్య ఈ సందర్భంగా ఈ సంద ర్భంగా మాజీఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం.బిజెపి కేంద్ర ప్రభుత్వంలోఆరుట్ల గ్రామానికి వేరే పార్టీ సర్పంచ్ లు ఉన్నా మేము ఎన్నోకోట్ల నిధులు మంజూరు చేసి ఆరుట్ల రైస్ మిల్లు చౌరస్తానుండి ఆరుట్ల గ్రామం బండలేమూర్ రోడ్డు వరకు డబల్ రోడ్డు వేయించింది ప్రతి ఇంటి కి త్రాగునీరు సరపరా చేసింది బిఆర్ ఎస్ ప్రభుత్వం కాదా బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సిసి రోడ్లు బోరు షెడ్లు నిర్మించి అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా గత సర్పంచ్ లకునేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆరుట్ల గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేశాను అది వాస్తవం కాదా గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ సర్పంచ్ ఉంటేనే అభివృద్ధి అని కొంత మంది నాయకులు మాయ మాటలు చెప్పడం సిగ్గుచేటు.అని అన్నారు బి అర్ ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ మాట్లాడుతూ అని అన్నారు గత15 ఏండ్ల సర్పంచ్ లపాలనలోఆరుట్ల గ్రామానికి త్రాగునీరు అందించే నల్లల బాయి కబ్జా చేసింది.కుంటలు కబ్జాలు చేసింది ఏ సర్పంచ్ లో ఆరుట్ల గ్రామ ప్రజలకు తెలుసు అన్నారు భూరికార్డులు తారుమారు చేసి తక్కువ ధరకు భూములు కోని ప్లాట్ల వ్యాపారం ఏ రియల్ ఎస్టేట్ వ్యాపారులో ఏ నాయకులో ఆరుట్ల గ్రామ ప్రజలకు అందరికీ తెలుసు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రాజకీయం చేయవచ్చు కాని భూ కబ్జా దారులు రాజకీయం చేయవద్దు అని అన్నారు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మానిపాటి శోభా కుమార్ ను కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేయించు కోవా లి అన్నారు ఈ కా ర్యక్రమంలో మంచాల సహకార సంఘం మాజీ చైర్మన్. మొద్దు సికిందర్ రెడ్డి మంచాల సహకార బ్యాంక్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జానీపాషా బిఆర్ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాముచిందం రఘుపతి నూతన గం టి శేఖర్ రావుల జంగయ్య చిందం జంగయ్య లాలగారి జంగయ్య బిజెపి నాయకులు మంచాల మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ కొంగర వెంకటరెడ్డి.తాళ్ల శ్రీనివాస్ గౌడ్ పాండాల జంగయ్య గౌడ్ మెండు వెంకటరెడ్డి గంట నరసింహారెడ్డి కొత్తపల్లి మహేందర్ గౌడ్ దండు చంద్ర శేఖర్ రెడ్డి కొత్తపల్లి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మంచాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల మానస వినయ్ ప్రచారం

- సర్పంచ్ ఎన్నికల్లో ఏర్పుల మానస వినయ్ ని మంచాల ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి



**మంచాల వెలుతురు డిసెంబర్ 15:**
మంచాల మండలం సర్పంచ్ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మంచాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల మానస వినయ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ప్రతి గడపకు వెళుతూ నాగుర్తు ఫుట్ బాల్ గుర్తు అని చెప్పుకుంటు ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచాల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల మానస వినయ్ ను ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపిస్తే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో మంచాల గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వింజమూరి ప్రేమకర్ రెడ్డి మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ నాయకులు హరికిషన్ రెడ్డి జంగయ్య యాదయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు రావుల ఆనంద్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- ఆకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని నారాయణఖేడ్ మండల వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోస్కే సురేష్ అన్నారు. సోమవారం గ్రామంలో నారాయణఖేడ్ పద్మశాలి నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండి అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో కూరగాయల షాపు యజమాని నిర్వాహకంపై కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కి స్థానికుల ఫిర్యాదు..

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:**
హిమాయత్ నగర్ డివిజన్లోని ఒక కూరగాయల షాప్ యాజమాని సోషల్ మీడియా ద్వారా చేసిన అపరిశుభ్రమైన పని నిర్వాహకాన్ని స్థానికులు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా విటల్వాడి స్థానికులు ,మెల్కోటి వాకర్స్, వెంకటస్వామి నగర్ వాసులు పరిసరాలను కూరగాయల షాపు యజమానులు వివిధ రకాల చిరు వ్యాపారులు అపరిశుభ్రంగా ఉంచుతూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని వాటిని తొలగించి , సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి స్థానికులు తీసుకురాగా , కార్పొరేటర్ ఈ అంశంపై వెంటనే స్పందించి జిహెచ్ఎంసి అధికారులు,ట్రాఫిక్ పోలీస్ ల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు .. సోమవారం రోజున డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ఏ ఎం ఓ హెచ్ హేమలత ,ట్రాఫిక్ సీఐ ఎన్ఫోర్స్మెంట్ వెహికల్ టీం వారందరూ కలిసి మెలకోటి పార్క్ పరిసరాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను నిలవరించడానికి స్థానికులు,బస్తీ వాసులతో సమావేశమయ్యారు. ఇక్కడి ప్రాంతంలో నెలకొన్న సమస్యపై కలిసి చర్చించుకుని అందరి ఆమోదంతో హిమాయత్ నగర్ డివిజన్ ని పరిశుభ్రంగా ఉంచడానికి తగిన చర్యలు చేపట్టి, స్థానికులకు ఇబ్బంది కలగకుండా చూసే విధంగా అందరం కలిసి కలిసికట్టుగా వ్యవహరించాలని సమావేశంలో నిర్ణయించారు. మేరకు సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి తగిన చర్యలు చేపట్టారు. ఇక్కడికి సమస్య పరిష్కారం కోసం సహకరించిన వెంకటస్వామి నగర్ నుంచి తాజ్ ఖాన్, హాజీ బస్తీ వాసులు విటల్వాడి నుంచి భూషణ్ రావు, శంకర్, సత్యం గౌడ్, స్థానికులు ప్రియా జేష్వాల్ ఇలా చాలామంది పెద్దలు అందరూ కలిసి సామరస్యంగా సమస్యను పరిష్కరించినందుకు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ బస్తీ పెద్దలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు.






# కమాన్ పూర్ లో డంపు యార్డు ఏర్పాటు ను విరమించుకోవాలి..

**-ప్రజలను గోస పెట్టకండి... డంపు యార్డ్ ఏర్పాటు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది..**

**-కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి**



**కొత్తపల్లి వెలుతురు డిసెంబర్ 15:**
కొత్తపల్లి రూరల్ మండలం కమాన్ పూర్ గ్రామంలో డంపు యార్డు ఏర్పాటును తక్షణం విరమించుకోవాలని కొత్తపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన కొత్తపల్లి లో మాట్లాడుతూ కమాన్ పూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 116 లో గల దాదాపు15 ఎకరాలను ప్రభుత్వ భూమిని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డంపు యార్డు కోసం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు . ఇక్కడి గ్రామంలో సగం భూమి ఎల్ఎండి బ్యాక్ వాటర్ కింద , మరికొంత భూమి గుట్టల కింద ఉందని , ఆ భూమిని గ్రానైట్ వ్యాపారాలు ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ 116 సర్వే నెంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూమిలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని తెలిపారు . ఆ ఇండ్లకు సమీపాన కరీంనగర్ డంపు యార్డు కోసం స్థలం కేటాయించడం సరికాదన్నారు. స్థానిక గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని , ప్రభుత్వం తీసుకున్న డంపు యార్డు ఏర్పాటు ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డంపు యార్డ్ ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ స్థలంను ఐకెపి సెంటర్ కు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# వాసవి క్లబ్ నూతన భవనం ప్రారంభించిన ఇంటర్నేషనల్ చేర్మెన్ ఇరుకుల రామకృష్ణ






**భువనగిరి వెలుతురు డిసెంబర్ 15:**
స్థానిక వ్యాపారవేత్త బెలిదే వెంకటేష్ గారు, వ్యాపారవేత్త మార్తా వెంకటేశం మంచి కంటి కృష్ణమూర్తి ,రంగ కృష్ణమూర్తి, కూరెళ్ళ జనార్ధన్, దాచే లక్ష్మి నరసయ్య ,మంచి కంటి హరిబాబు ముక్క శ్రీనివాస్, రంగా చంద్రయ్య ,చామ నాగేందర్ ,గార్లపాటి నాగరాజు, మొగ్రిశెట్టి సత్యనారాయణ మందుగుల అమరలింగం సోమ బనారస్ ,పంతంగి నాగరాజు, బల్లి సోమశేఖర్, వల్లంశెట్టి సతీష్ , బచ్చు చెందీశ్వర్,పులిగిల్ల మోహన్ గుప్త పులిగిల్ల సత్యనారాయణ ,పల్లెర్ల నవీన్ ,ఎడవెల్లి ప్రవీణ్, బెల్దే ఆనంద్ మరియు కటకం కృష్ణ పాల్గొన్నారు వారికి చిరు సన్మానంతో సత్కరించినాము మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేసినందుకు వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి తరఫున ధన్యవాదములు తెలుపుచున్నాను, వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, సెక్రెటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్, మంచాల ప్రభాకర్ ఐపీసీ, తాటిపల్లి రవీందర్ RC, పోకల సోమన్న ZC,వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్ మరియు మిత్తింటి భాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతురావు

**గుండాల, డిసెంబర్ 15 (వెలుతురు):**
పంచాయతీ ఎన్నికలను నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, వివాదాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతురావు ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఇప్పటికే మొదటి, రెండవ విడత ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయని, మూడవ విడత ఎన్నికలను కూడా మోడల్ ఎలక్షన్‌గా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 17న జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది తమ విధులను పూర్తిస్థాయిలో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎక్కడా అలసత్వానికి తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చెక్‌లిస్ట్ ఆధారంగా పోలింగ్ సామాగ్రి అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా



ప్రతి మండలంలో అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న కాలంలో గ్రామపంచాయతీలు పూర్తిగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారాలన్న ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాల్లో సహజత్వం ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీటిని మట్టికుండలు, మట్టి గ్లాసులలో, స్టీల్ గ్లాసులలో అందించాలని, తోరణాలు కొబ్బరి ఆకులు, మామిడాకులతో అలంకరించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు కూడా అరటాకులలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల ద్వారా గ్రామాల్లో గ్రీన్ గ్రామాల దిశగా అడుగులు వేయడమే లక్ష్యమని, ఇది భవిష్యత్తులో గ్రామాల సమగ్ర అభివృద్ధికి తొలి మెట్టుగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి ప్రలోభాలకు, డబ్బు లేదా మద్యానికి లొంగకుండా తమకు నచ్చిన అర్హత గల నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా జిల్లా, రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి మండల కేంద్రంలో ఓటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. బొమ్మలరామారం, నారాయణపురం గ్రామాల్లో "మేము ఓటు అమ్ముకోము" అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం నెలకొందని తెలిపారు. ఇలాంటి మార్పు అన్ని గ్రామాల్లో రావాలని, రానున్న ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగాలని జిల్లా యంత్రాంగం సంకల్పంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, ఎంపీడీవో చండీరాణి, ఎమ్మార్వో హరికృష్ణ, ఎంపిఓ సలీం, ఎన్నికల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌తో కార్మికుల హక్కుల హరణ

**- సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి...**

**- సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ పిలుపు...**




**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మిక వర్గాన్ని మళ్లీ బానిస వ్యవస్థ వైపు నెట్టే ప్రయత్నం చేస్తున్నాయని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ద్వారా కార్మికుల హక్కులు, భద్రత, ఉద్యోగ భరోసాను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతోందని అన్నారు. కార్మికులు గతంలో ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానులకు అనుకూలంగా లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం అంగీకరించలేమని స్పష్టం చేశారు. సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలనే లక్ష్యంతో జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ పరిధిలో వాడవాడల కార్మికుల నివాసాల వద్ద, వివిధ పరిశ్రమల అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలుతో పని గంటలు పెరగడం, ఉద్యోగ భద్రత తగ్గడం, కార్మిక సంఘాల హక్కులు హరించబడడం వంటి తీవ్ర ప్రభావాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ఇది కార్మికులను పూర్వపు బానిస వ్యవస్థలోకి నెట్టే ప్రమాదకర పరిణామమని పేర్కొన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఈ విధానాలను వ్యతిరేకించి పెద్ద ఎత్తున ఉధృత పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, కార్మిక అనుకూల చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నం నగరంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మిక ప్రతినిధులు, ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలలో రాబోయే మూడు సంవత్సరాలకు సంబంధించిన పోరాట కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని, కార్మిక ఉద్యమానికి దిశానిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను ప్రతి కార్మికుడు, కార్మిక సంఘం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వివిధ యూనియన్ల ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, వంశీ, భాగేశ్వర్, కిరణ్, బాలు, కుమార్, చంటి, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడికే పట్టం కట్టండి

**- బిఆర్ఎస్ రెండువ వార్డ్ అభ్యర్థి ఆవుల శివ కుమార్ పిలుపు**



**గుండాల వెలుతురు డిసెంబర్ 15 :**
గుండాల గ్రామంలో అభివృద్ధికి నిజంగా కృషి చేసే నాయకుడికే ఓటర్లు పట్టం కట్టాలని బిఆర్ఎస్ రెండువ వార్డ్ మెంబర్ అభ్యర్థి ఆవుల శివ కుమార్ ఓటర్లను కోరారు.సోమవారం గుండాల గ్రామంలో నిర్వహించిన డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారంలో ఆయన ఇంటింటా తిరుగుతూ ఓటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండువ వార్డ్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.వార్డ్ మెంబర్‌గా ఎన్నికైతే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల శ్రేయస్సే తన ధ్యేయమని, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.మీ అమూల్యమైన ఓటును గౌను గుర్తుపై వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

## బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ పొర్లు దండాలు

**- మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు..**

**- మా కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది.**

**- తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్య పరిష్కరించాలి...**

**- బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్...**





**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 15:**
కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మెంగని రాజయ్య, బండిపల్లి సంజీవ్,గాలి సురేష్, కళ్యాణ్,సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి, కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- ఆకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని నారాయణఖేడ్ మండల లింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అన్నల్ దేసి రుక్మిణి హనుమాన్లు అన్నారు. సోమవారం గ్రామంలో నారాయణఖేడ్ పద్మశాలి నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండి అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు.




# జనరల్ వార్తలు

## బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే గొల్లపల్లి గ్రామానికి కేంద్ర నిధులు మంజూరు చేయిస్తా: బిజెపి నాయకులు దావ శ్రీనివాస్



**చింతపల్లి వెలుతురు న్యూస్ డిసెంబర్ 15:**
స్థానిక ఎన్నికలలో భాగంగా చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో బిజెపి బలపరిచిన అభ్యర్థి అనంతుల మహేష్ గౌడ్ గారి గెలుపు కోసం బిజెపి రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బిజెపి తోటే అభివృద్ధి సాధ్యమవుతుందని గొల్లపల్లి గ్రామ ప్రజలు మహేష్ గౌడ్ నీ ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం మరియు కేంద్ర ప్రత్యేక నిధులతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని గ్రామంలో వాస్తవంగా నిరుపేద కుటుంబాలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి చెందేలా చేస్తామని వారు తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నల్గొండ జిల్లా నాయకులు వనం శేషు కుమార్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు..

**- సమస్యలను పరిష్కరించాలని కోరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి డిసెంబర్ 15 వెలుతురు:**
జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు కాంగ్రెస్ నేతలు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, రాము, ఫణింద్ర కుమార్, చిటుకోరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం నిర్వహించారు. ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం కాంసాని పింకీ దత్తారెడ్డి దంపతుల సంజీవ్ రావ్ పేట గ్రామస్థుల ఆద్వర్యంలో 10:30 నిమిషాలకు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు,వెంకటాపూర్ గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్లే గ్రౌండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్ వెలుతురు డిసెంబర్ 15:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం హయత్ నగర్‌లోని పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్లే గ్రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లే గ్రౌండ్‌ను ప్రారంభించి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో కీలకమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే క్రీడలపై ఆసక్తి పెంచితే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా విద్యతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని చెప్పారు.



పిల్లలు మొబైల్ ఫోన్లు, డిజిటల్ వ్యసనాలకు దూరంగా ఉండి ఆటపాటల ద్వారా ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ %ణతీ%. ప్రతిక్ష జోష్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## కుషాయిగూడ డివిజన్‌గా పేరు మార్చాలంటూ కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా

**రెండు గంటలపాటు బైఠాయించి నిరసన తెలిపిన ప్రజలు**



**కుషాయిగూడ, డిసెంబర్ 15 వెలుతురు :**
జీహెచ్ఎంసీ 16వ వార్డును కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ కుషాయిగూడ, చర్లపల్లి కాలనీల ప్రజలు సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సోమవారం ఉదయం కుషాయిగూడ బస్టాండ్ నుంచి డప్పుల చప్పుళ్లతో ప్రారంభమైన నిరసన ర్యాలీ ఈసీఐఎల్ చౌరస్తా, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మీదుగా కాప్రా సర్కిల్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా, 16వ డివిజన్ ను కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకుని దాదాపు రెండు గంటలపాటు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎ ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ౨ దశాబ్దాల చరిత్ర కలిగిన కుషాయిగూడ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని, కుషాయిగూడ డిపో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, పారిశ్రామిక వాడ, మేడ్చల్ జిల్లా కోర్టుల సముదాయం వంటి ముఖ్యమైన కేంద్రాలు ఉన్న 16వ వార్డును కుషాయిగూడ డివిజన్గా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కూడా డివిజన్ పరిధిలో చేర్చాలని కోరారు. ధర్నా సందర్భంగా కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ బయటకు రావడంతో, కుషాయిగూడ ప్రజానీకం ఆకాంక్షను తెలియజేస్తూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ



వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, ఎంపల్లి పద్మా రెడ్డి, యాపురం రవి, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్ ముదిరాజ్, చల్ల ప్రభాకర్, తాళ్ల ఆనంద్ గౌడ్, చిత్తుల కిషోర్, కళ్యాణ్, గణేష్, బాల నరసింహ, రమేష్ చౌదరి, రాజేష్ శర్మ, సోను చౌదరి, చల్ల వెంకటేష్, చందా సంతోష్, అశోక్ కుమార్ గుప్తా, చెన్నోజు భాస్కర్, వాసు కిషోర్, రాగిరి సాకేత్, చంద్రమౌళి, దయానంద్, సురేష్ గుప్తా, హరి నాయక్, సంపత్, కాసుల సురేష్ గౌడ్, శంకర్, లడ్డు, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, శివలింగం, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, జై, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డీసీ జగన్‌పై సర్వత్రా నిరసన

**- నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు**
**- సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత**
**- ఏసీపీ, సీఐల జోక్యంతో దిగివచ్చిన డీసీ**

**కాప్రా, డిసెంబర్ 16 వెలుతురు :**
కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ వ్యవహారశైలిపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయన నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డివిజన్ 16కు 'కుషాయిగూడ' అనే పేరు పెట్టాలని కోరుతూ కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ జమ్మిగడ్డ కాలనీల వాసులు మరో ఆందోళనకు దిగారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం దాదాపు 300 మంది ఆందోళనకారులు కాప్రా సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉండటంతో డీసీ తన చాంబర్‌లోనే ఉండగా, కిందికి వచ్చి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అయితే డీసీ కిందికి



రావడానికి నిరాకరించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా డీసీ ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే వచ్చి వినతిపత్రం ఇవ్వాలని సూచించగా, ఆందోళనకారులు అందుకు అంగీకరించలేదు. ఇరుకైన గదిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం వల్ల వందలాది మందికి



ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గతంలోనే సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించాలని పలుమార్లు సూచించినా ఫలితం లేదని ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో డీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి జోక్యం చేసుకొని డీసీని కిందికి పిలిపించారు. అనంతరం డీసీ ఇరు వర్గాల వాదనలు విని, వినతిపత్రాలను స్వీకరించడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా కూడా ఆందోళనకారులు డీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కవిత చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఐడిపిఎల్ భూములపై సర్వే చేయాలి..

**- 2014 నుండి ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకోవాలి..**
**- స్థానిక ఎమ్మెల్యే తోపాటు ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సత్యం శ్రీరంగం డిమాండ్.**
**- పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది..**
**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

కూకట్ పల్లి డిసెంబర్ 15 వెలుతురు: ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించే రెండు అద్భుతాలు తెలంగాణ రాష్ట్రంలో జరిగాయని ప్రజలందరూ గమనిస్తున్నారని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకీ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా మరో కొత్త నగరాన్ని నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. ఈ నగరం ఆధునిక సాంకేతికతతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, విస్తృత ఉపాధి అవకాశాలతో యువతకు ఆశాజ్యోతి గా నిలవాలన్నారు. సంపూర్ణ ప్రణాళికతో, అంతర్జాతీయ ప్రమాణాలకు




అనుగుణంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందనీ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్ తోపాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పాలసీలు ఇప్పుడు ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో మూడు అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు తమ జీసీసీ కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది అన్నారు." గోట్ ఇండియా ట్రిప్ " అనేది గ్రోత్ అంటేనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అది ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశంగా ఉపయోగించుకొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల, క్రీడాకారుల భవిష్యత్తు కోసం తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే, పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించి హర్షం వ్యక్తం చేశారని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి కవితమ్మ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ తాను కూడా బాధితుడిని అని ఇలాంటివి ఎన్నో ఎమ్మెల్యే కృష్ణారావు వారి షాడో చేసింది అంతా ఇంత కాదని అక్రమాలు ఎన్ని ఉన్నాయో ఇవన్నీ కూడా బయటికి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఐడిపిఎల్ భూములపై, కవితమ్మ చెప్పింది వాస్తవం కొంత, అవాస్తవం కొంత ఉందన్నారు. ఈస్ట్ సైడ్ అంతా ఐడిపిఎల్ భూమి ల్యాండ్ కాంపౌండ్ ఉంటది. వాళ్ళేం కబ్జా పెట్టలేదు వాళ్ళు 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న గుడిసె వాసులు, ముఖ్యమంత్రిలు రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కేసీఆర్, హయాంలో అక్కడ అభివృద్ధి ఏమి జరగలేదని కానీ మా రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడుగా గెలిచిన రోజు తానే ప్రత్యక్ష సాక్ష్యంగా ఆ రోజు అక్కడ తీసుకెళ్తే న్యాయం చేద్దాం వీళ్ళంతా మొత్తం పాలమూరు జిల్లా నుంచి బతకడానికి వచ్చినోళ్లే పాలమూరు వాసులు అక్కడంతా వీళ్ళకి న్యాయం చేయాలని ఆనాటి మా పార్లమెంట్ సభ్యుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆయన గెలిచిన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఆ బస్తీలో ఫస్ట్ టైం ఇందిరానగర్ బస్తీలో ఫస్ట్ టైం ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు మొదలు పెట్టాం మా ముఖ్యమంత్రి నాయకత్వంలో ఆ రోజు నుంచి తర్వాత ఎమ్మెల్యే కొన్ని ఫండ్స్ ఇచ్చి మొత్తం రోడ్స్, డ్రైనేజ్, పనులు పూర్తి చేశారని తెలిపారు. వాళ్ళు కబ్జా పెట్టడానికి అక్కడకి పోలేదు, పక్కకు జరగలే వాళ్ళు గుడిసెల్లో వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు కవితమ్మ ఎమ్మెల్యే గేమ్ లో అక్కడ డెవలప్మెంట్స్ అన్నీ ఆపేశారు. మీరు మీరు కొట్టుకోండి మాకేం అభ్యంతరం లేదు కానీ ఆ డెవలప్మెంట్ దాంట్లో రావద్దు అని కోరుకుంటున్నాం అన్నారు. ఎందుకంటే ఆ రోజు ముఖ్యమంత్రి , పార్లమెంట్ సభ్యుడుగా ఆ నిధులు ఇచ్చిన రోజు ఆయన జీహెచ్ఎంసి కౌన్సిల్ లో కూడా మాట్లాడాడని ఆ నిధులు పర్యవేక్షించడానికి మాలాంటి వాళ్ళని ప్రత్యేకంగా పెట్టాడు. అవన్నీ ఆరోజు సద్వినియోగం అయ్యే లాగా చేశాం. మేము ఎమ్మెల్యే కి ఇక్కడి నుంచి సవాల్ చేస్తున్నాం ఎమ్మెల్యే మీరు అదే గేమ్ లో భాగంగానే అక్కడ పనులు ఆపేశారని మాకు తెలుసు ఆ విషయం. మీకు ఛాలెంజ్ కాదు, మీకు విన్నవిస్తున్నాం. మీ దగ్గర ఉన్న ఆధారాలన్నీ బయట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి అవినీతి పరుల భరతం పట్టే సమయం ఆసన్నమయింది ఈయన ఒక్కడే కాదు, మీ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల్లో మీ దగ్గర నుంచి మీ అన్న దగ్గర నుంచి మీ బావ దగ్గర వరకు ఈ వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో, వందల ఎకరాల భూములు ఎలా కబ్జా పెట్టారు అని, వీళ్ళ ఆస్తులు ఏంది 2009లో వీళ్లకు ఎంత ఆస్తులు ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యే అయినాక ఏంది ఈరోజు పరిస్థితి ఏంది వీళ్ళందరికీ ఇన్నిన్ని లక్షల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, ఇన్ని బిల్డింగులు ఎలా వచ్చినయి ఇంత ఇన్కమ్ ఎట్లా అయ్యింది. ఆ రోజు ఇన్కమ్ టాక్స్ ఏంది ఈరోజు ఇన్కమ్ టాక్స్ ఏంది నివేదికలు ఇవ్వండి. సమగ్ర విచారణ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మీద కూడా సమగ్ర విచారణ చేయాలి. మీ హయాంలో 10 సంవత్సరాల్లో ఉన్న చెరువుల కబ్జాలు, నాలాలు బయటికి తీయాలి. నేనే బాధితుడిని అని చెప్పా మీకు ఇంతకుముందు వీటన్నిటికీ మేము విచారణ జరగాలి. అప్పుడున్న కబ్జాలు, ఇప్పుడున్న కబ్జాలు, అప్పుడున్న అక్రమ కట్టడాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు అన్నీ బయటికి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు ఆ అవకాశం టైం వచ్చింది బయటికి రావాల్సిన పని వచ్చిందని అన్నారు. ఇలా దుర్మార్గమైన ఆటలు కట్టించే టైం వచ్చింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి




**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ , ఇంపాక్టుల,ఆధ్వర్యంలో, సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 58వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భాషా ప్రాతి ప్రాదిధన రాష్ట్రాల విభజన కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన మహానీయుడు అన్నారు, ఆయన స్ఫూర్తి నేటి తరం వారికి తెలియ చెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మునగాల మాణిక్ ప్రభు, వాసవి క్లబ్ అధ్యక్షులు కోటగిరి సాయి, పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నగేష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆత్మకూరు రాజు పంతంగి రమేష్,సాయి సంగమేశ్వర్ దారం కృష్ణమూర్తి, దారం రవి, మురికి పాండు . చంద్రశేఖర్, అర్థం రమేష్, కోటగిరి నరసింహులు, ఇంపాక్ట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడుని గెలిపించుకోండి

**- సత్యగామను అభివృద్ధి చేసుకోండి బిజెపి లీడర్లు సంగప్ప,రాణి రుద్రమ**



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలంలో సత్యగామ గ్రామ సర్పంచిగా ప్రజాసేవకుడు బాయిని శ్రీనివాస్ ను గెలిపించుకుని సత్యగామ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు జన్వాడే సంగప్ప,రాణి రుద్రమ అన్నారు. సోమవారం గ్రామంలో వివిధ వార్డులలో సర్పంచ్ అభ్యర్థి బాయిని శ్రీనివాస్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి 14 వ కమిషన్ ద్వారా వచ్చే నిధులతోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని రెండు సంవత్సరాలు నుండి సర్పంచ్ ఎలక్షన్లు జరగకపోవడంతో నిధులు నిలిచిపోయానని తద్వారా అభివృద్ధి కుంటుపడిందన్నారు.ఎలక్షన్లు జరిగిన వెంటనే అన్ని గ్రామాలకు నిధులు వస్తాయని ఆ నిధులతో గ్రామాల్ని అభివృద్ధి చేసే బాధ్యత కొత్తగా గెలిచిన సర్పంచ్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్తులు, యువకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 15 :**
సంగారెడ్డి జిల్లా :- ఆకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని నారాయణఖేడ్ మండల హనుమంతరావు పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంబటి తులసి భాయి రాజు అన్నారు. సోమవారం గ్రామంలో నారాయణఖేడ్ పద్మశాలి నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా అందుబాటులో ఉండి అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు. ముఖ్యంగా డ్రైనేజీలు రోడ్లు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## అసద్ గంజ్ గ్రామ సర్పంచ్ నస్రీన్ ఫాతిమా ముబీన్‌కు ఘన సన్మానం



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగడం పల్లి మండలం పరిధిలోని అసద్ గంజ్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన నస్రీన్ ఫాతిమా ముబీన్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ నందారం గిరిధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అసద్ గంజ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పని చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు

**- ప్రజా సమస్యల తక్షణమే పరిష్కరించాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా **డిసెంబర్ 15, వెలుతురు:**
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పునర్విభజన పై జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి డిసెంబర్ 15 వెలుతురు:**
జిహెచ్ఎంసి వార్డుల విభజన విషయంలో వార్డుల పేర్లు తప్పులు గా ఉండడం వార్డుల స్వరూపం ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలపకపోవడంపై సోమవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 20 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో విలీనం చేయడం అలాగే జిహెచ్ఎంసి లో ఉన్న 150 వార్డుల నుంచి 300 వరకు పెంచడం అలాగే వార్డులు విభజించినప్పుడు వార్డుల స్వరూపం మ్యాప్ లు ఇవ్వకపోవడం అలాగే వార్డులో ఉన్న కాలనీల పేర్లు తెలుపుకోవడం కాలనీలో ఉన్నటువంటి ఇంటి నంబరు ఎక్కడి నుంచి మొదలై ఎక్కడి వరకు ముగిస్తుందో తెలుపకపోవడం అలాగే నియోజకవర్గం బార్డర్లలో ఏ నియోజకవర్గ సంబందించిన బౌండరీస్ కూడా సరిగా తెలపకపోవడం ఇవన్నీ కూడా ప్రజలనీ చాలా అయోమయాన్నికి గురి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోనే సుమారుగా 40% ఉన్న జనాభాన్ని జిహెచ్ఎంసి గా ఏర్పాటు చేయడం ఇంత తక్కువ వ్యవధిలో నవంబర్ 25 తేదీన కౌన్సిల్ ఏర్పాటు చేసి గవర్నమెంట్ కి పంపియ్యడం గవర్నమెంట్ అదే రోజు విలీనం చేస్తూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం వెంటనే ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపడం ఆమోదించడం తర్వాత గవర్నమెంట్ 300 డివిజన్లుగా ఏర్పాటు చేయండని జిహెచ్ఎంసిని ఆదేశించడం వెంబడే 300 డివిజన్ల వార్డు హద్దులు చేయడం మొత్తం 15 రోజులలో చేయడం ఆ తర్వాత ఏడు రోజులు మాత్రమే ప్రజలకి అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వండని ఎంతవరకు సమంజసమని ఇప్పటికైనా ప్రభుత్వం, జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా ప్రజలకి అర్థమయ్యే రీతిలో తెలియజేసి ఇంకా పది పదిహేను రోజులు సమయం ఇచ్చి సరియైన పద్ధతిలో చేయాల్సిందిగా కోరారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి సర్కిల్ కి సంబంధించిన నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు డివిజన్లో మూడు డివిజన్ల పేర్లు తప్పులుగా ఉండడం మిగిలిన మూడు డివిజన్లో సరిహద్దులు సరిగా చూపించకపోవడం ఒక కాలనీ ప్రజలను మూడు డివిజన్లోకి విభజించడం పక్కనున్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలను ఈ డివిజన్లోకి తీసుకున్నారా లేదా స్పష్టంగా తెలియపరచాలని కోరారు. వివేకానంద నగర్ డివిజన్ సంబంధించిన వార్డు సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గం సంబంధించిన ఇంటి నెంబర్ సరిహద్దులుగా చూపించి అవార్డు ప్రజలను అయోమయానికి గురి చేయడం, కమల ప్రసన్న నగర్ డివిజన్ అని మీరు పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో కమల ప్రసాద్ నగర్ అనే కాలనీ లేకపోవడం సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఇంటి నెంబర్ లాగా చూపిస్తూ ప్రజల్ని అయోమయానికి గురి చేయడం. భాగ్యనగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో భాగ్యనగర్ కాలనీ లేకపోవడం. హైదర్ నగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో హైదర్ నగర్ అని పేరు లేకపోవడం. కావున ప్రజల అభ్యంతరాలని స్వీకరించి మరొక్కసారి ఇప్పుడున్న వార్డు ఆఫీస్ లో కాలనీ ల పేర్లు, ఇంటి నెంబర్ల ప్రకారం, మ్యాప్ లను స్పష్టంగా ప్రజలకి చూపించి చేయవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

## ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బట్టి పేలి ఒక కార్మికుడి సజీవ దహనం

**- నలుగురికి తీవ్ర గాయాలు రక్తపాతం!**

**- భద్రతా చర్యలేమి బట్టీ పేలుడుకు కారణమా?**

**- సజీవదహనమైన కార్మికుడు**

**- బిక్కుబిక్కుమంటున్న తోటి కార్మికులు**

**- యాజమాన్య నిర్లక్ష్యంపై కార్మికుల ఆగ్రహం**

**- ఉలిక్కిపడిన రంగాయిపల్లి**



**వెలుతురు రంగాయిపల్లి, మనోహరాబాద్, డిసెంబర్ 15 :**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామ సమీపంలోని ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం యావత్ జిల్లాను ఉలిక్కిపడేలా చేసింది. పరిశ్రమలోని బట్టీలు ఒక్కసారిగా పేలిపోవడంతో ఆ ప్రాంతమంతా భయానక దృశ్యాలకు నిలయంగా మారింది. భద్రతా ప్రమాణాలను పూర్తిగా విస్మరించిన యాజమాన్య నిర్లక్ష్యమే ఈ విషాదానికి కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. పేలుడు సమయంలో బిహార్ రాష్ట్రానికి చెందిన అనసర్ విశ్వకర్మ (37) అనే కార్మికుడు బట్టీలో పడిపోవడంతో సజీవదహనమయ్యాడు. అతడి అరుపులు ఎవరికీ వినిపించక ముందే ప్రాణాలు విడిచిన ఘటన అక్కడున్న సహచరులను కన్నీళ్లు పెట్టించింది. భద్రతా చర్యల లేమే ప్రమాదానికి మూలం పరిశ్రమలో కనీస భద్రతా పరికరాలు లేవని, రక్షణ దుస్తులు, హెచ్చరిక వ్యవస్థలు లేకుండానే కార్మికులను పనిచేయిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. తరచూ బట్టీల వద్ద సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. “ముందే చెప్పాం%ూ% ఎవరూ వినలేదు%ూ% ఇప్పుడు ఒక ప్రాణం పోయింది” అంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురి పరిస్థితి విషమం ఈ ప్రమాదంలో బిహార్‌కు చెందిన రాజేష్ పండే, జితేంద్ర రాయి, అలాగే అన్వేష్, రీతూ అనే కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడిన కార్మికుల పూర్తి వివరాలను యాజమాన్యం గోప్యంగా ఉంచుతున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. కన్నీటి పర్యంతమైన మృతుడి కుటుంబం అనసర్ విశ్వకర్మ మృతితో అతడి సహచర కార్మికులు తల్లడిల్లిపోయరూ. జీవనాధారం కోల్పోయిన కార్మిక కుటుంబానికి “మాకు న్యాయం కావాలి%ూ% కార్మికుని ప్రాణం నిర్లక్ష్యంతో పోయింది” అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కుప్పకూలిపోవడం అక్కడ హృదయవిదారక దృశ్యంగా మారింది. కార్మికుల ఆందోళన ఉద్రిక్తత ఈ ప్రమాదానికి నిరసనగా పరిశ్రమ ఎదుట కార్మికులు భారీగా ఆందోళనకు దిగారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. అలాగే తూప్రాన్ సీఐ రంగ కృష్ణ ఆధ్వర్యంలో మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, తూప్రాన్ ఎస్ఐ శివానందం, శివ్వంపేట, వెల్దుర్తి ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కలిసి రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కార్మికులు న్యాయం కోసం డిమాండ్ చేస్తున్నారు. యాజమాన్య నిర్లక్ష్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, మృతుడి కుటుంబానికి తక్షణమే భారీ పరిహారం అందించాలని, పరిశ్రమ భద్రతా ప్రమాణాలపై స్వతంత్ర విచారణ చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## “కూరగాయల సాగులో మెళకువలు”కార్యక్రమంపై శిక్షణ






**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 15, వెలుతురు:**
వాతావరణానికి అనువైనటువంటి వంగడాల పెంపకం, కూరగాయల నిలువ కాలాన్ని పెంచడానికి, పంట అనంతరం తీసుకోవలసిన యాజమాన్య పద్దతుల పై తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా “కూరగాయల సాగులో మెళకువలు” అనే శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుండి 3రోజుల పాటు ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిచడం జరుగుతుందని ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి అన్నారు. సోమవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెజిటెబుల్స్ అండ్ ఫ్లవర్స్ అనే కార్యక్రమాన్ని జీడిమెట్లలో నిర్వహించిన కార్యక్రమంలో కూరగాయల పెంపకంలో నిపుణులైన ఇజ్రాయిల్ ఎంబస్సీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరిరాబిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ ఎంబస్సీ ఆఫ్ ఇజ్రాయిల్, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, 12 రాష్ట్రాల నుండి 40 మంది ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం కూరగాయలు, పూలు పండించేరైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టిరహిత కూరగాయల సాగు పై శిక్షణ ఇవ్వడంతో పాటు బిందుసేద్యం యొక్క ప్రాముఖ్యత గురించి, నీటిలో కరిగే ఎరువుల యాజమాన్య పద్దతుల గురించి తెలియజేస్తారన్నారు. వాతావరణానికి అనుగుణంగా వంగడాల గురించి, కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు తీసుకోవలసి జాగ్రత్తల పై, పంట కోత అనంతరం తీసుకోవలసిన పద్దతుల గురించి ప్రతినిధులు సుబ్బారావు, శేశ్ నాథ్ వివరించారు. కూరగాయలలో నులిపురుగుల నివారణకు తీసుకోవలసిన సూచనలు సలహాలు పిడి.మాణిక్యరావు తెలిపారు. భారత ప్రభుత్వ అగ్రికల్చర్ పిడి బ్రహ్మ దేవ్ మాట్లాడుతూ కూరగాయల అంటుకట్టుట సూత్రాలు మరియు అభ్యాసం, కూరగాయలు , పూల సాగులో చాలా రకాలు మరియు వాటి ఉపయోగాల గురించి వివరించారు. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి యాస్మిన్ బాషా, ఐఎఎస్ దృశ్యమాధ్యమ మీడియా ద్వారా వర్చువల్ గా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రసంగిస్తూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

## మూడవ విడతలో మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



**రంగారెడ్డిజిల్లా,డిసెంబర్ 15, వెలుతురు:**
ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బందిని నియమించుట కొరకై మూడవ విడతలో మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు. సోమవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4977 ప్రిసైడింగ్, అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే మొదటి మరియు 2 వ విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మూడవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి తేదీ: 16-12-2025న వారికి కేటాయించిన మండలకేంద్రాలలో మూడవ విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ అనంతరం వారికి ఎన్నికల సామగ్రి, పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రత్యేక వాహనంలో పోలీస్ రక్షణ తో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. మొదటి విడత, రెండవ విడతలలో 125 మందికి పైగా పోలింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరు అయినారని, ఇంకొంత మంది సిబ్బంది విధులకు హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి ఎన్నికల విధులకు హాజరు కాకుండా MPDO లకు సహకరించలేదని, వీరందరి పై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మూడవ విడతలో కూడా ఎవరైనా గైర్హాజరైనా , హాజరు అయి ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా ఉంటే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,(లోకల్ బాడీస్) డీపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రక్షాళన



**హైదరాబాద్, డిసెంబర్ 15, ( వెలుతురు)**

తెలంగాణ బీజేపీ నేతలపై ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం నివేదికలు తెప్పించుకుంటునట్లే ఉంది. ఇక్కడ నేతల మధ్య సమన్వయం లేదు. ఒకరంటే ఒకరికి పడదు. పార్టీ నాయకత్వం పటిష్టంగా ఉన్నప్పటికీ, ఓటు బ్యాంకు బలంగా ఉన్నా వాటిని పార్టీకి అంటుకుపోయేలా చేయడంలో మాత్రం నాయకత్వం విఫలమవుతున్నట్లు కేంద్ర నాయకత్వానికి నిఘా నివేదికలు అందినట్లే అర్ధమవుతుంది. నాయకుల మధ్య ఆధిపత్య పోరు పార్టీని బలోపేతం చేయలేకపోతుందన్న భావన కేంద్ర నాయకత్వంలో కనిపిస్తుంది. కేంద్ర మంత్రులు ఇద్దరు ఉన్నప్పటకీ, ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులున్నా, ఎనిమిది మంది శాసనసభ్యులున్న కార్యకర్తల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తుందని పసిగట్టింది.అందుకే తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకినట్లు చెబుతున్నారు. కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించలేక పోతున్నారని మోదీ అసంతృప్తి వ్యక్తం చేయడం వెనక ఆయనకు నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. బీజేపీ అధ్యక్షుడిగా కొన్నాళ్ల క్రితం రామచందర్ రావును నాయకత్వం నియమించింది. అయితే రామచందర్ రావుకు కూడా ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించడం లేదని కేంద్ర నాయకత్వానికి అందుతున్న నివేదికలను బట్టి అర్థమవుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ పేలవమైన ప్రదర్శన చూపడం వెనక నేతల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని కేంద్ర నాయకత్వానికి స్పష్టంగా తెలుస్తుంది. పాత, కొత్త నేతల మధ్య అంతర్గత యుద్ధం జరుగుతున్నట్లు నాయకత్వం గుర్తించింది.తెలంగాణలో బీజేపీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడానికి కేంద్ర నాయకత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి అనేక అవకాశాలున్నప్పటకీ ఆ అవకాశాలను వినియోగించుకోక పోగా ప్రత్యర్థి పార్టీలకు కొందరు నేతలు అనుకూలంగా వ్యవహరిస్తున్న అనుమానం కూడా బీజేపీ అగ్రనేతల్లో వ్యక్తమవుతుంది. అందుకే మోదీ ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. కేంద్రమంత్రులు ఇద్దరి మధ్య కూడా సమన్వయం లేకోవడాన్ని గుర్తించిన కేంద్ర నాయకత్వం, సరైన దిశలో పయనించేలా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ నేతలతో సమావేశం ఏర్పాటు చేసి అందులో తమ అభిప్రాయాలను కుండబద్దలు కొడతారని సమాచారం.

## రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం

**- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల,డిసెంబర్ 15, ( వెలుతురు)**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మధు యాష్కీ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి ప్రచార కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ను బలోపేతం చేయడంలో మధుయాష్ కి గౌడ్ కీలకపాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా పార్లమెంటులో తెలంగాణ అంశాన్ని చర్చకు లేవనెత్తి తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకీకృతం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ పార్టీలను ఒప్పించడంతోపాటు సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ ఎనలేని పాత్ర పోషించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ పార్టీని జాతీయ స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.నిరుపేదల హక్కుల కల్పన కోసం కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ పేర్కొన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం కృషి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ శాసన మండల తీర్మానం చేసి రిజర్వేషన్ అమలు కోసం కృషి చేసింది.బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చర్చించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బలహీన వర్గాల హక్కుల కల్పన కోసం అందరు కృషి చేయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాతి అన్నారు.సామాజిక వెనుకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకుంటూ నిరుపేద వర్గాలకు అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీబడుగు బలహీన వర్గాల కోసం మధుయాష్కి గౌడ్ చేస్తున్న కృషికి అండగా నిలుస్తామని జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లాకు మధు యాష్కీగౌడ్ పార్లమెంటు సభ్యుడుగా చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు.

## భారత స్క్వాష్ జట్టుకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**హైదరాబాద్ డిసెంబర్ 15, ( వెలుతురు)**

స్క్వాష్ ప్రపంచ కప్ (SDAT Squash World Cup) విజేతగా నిలిచిన భారత స్క్వాష్ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. చెన్నై వేదికగా జరిగిన మిక్స్ టీమ్ స్క్వాష్ ప్రపంచ కప్ - 2025 టైటిల్ను గెలుచుకున్న తొలి ఆసియా జట్టుగా టీమ్ ఇండియా చరిత్ర సృష్టించడం గర్వకారణమన్నారు. స్క్వాష్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనాహత్ సింగ్, వేలవన్ సెంథిల్ కుమార్లను ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత స్క్వాష్ జట్టు అజేయ ప్రస్థానం, ప్రపంచ కప్లో సాధించిన ఈ చరిత్రాత్మక విజయం దేశవ్యాప్తంగా క్రీడాభిమానుల్లో కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.

## బండి వర్సెస్ ఈటెల

**కరీంనగర్, డిసెంబర్ 15, ( వెలుతురు)**



కేంద్రమంత్రి బండిసంజయ్ వర్సెస్ ఈటల రాజేందర్. ఇది కొత్త ఎపిసోడేం కాదు. తెలంగాణ స్థానిక ఎన్నికలు రాబోతున్నాయన్న ప్రచారం స్టార్ట్ అయినప్పటి నుంచే ఇద్దరు నేతల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కింది. నువ్వానేనా అన్నట్లుగా ఒకరిపై మరొకరు ఇండైరెక్ట్ కామెంట్స్తో హీటెక్కించారు. తన పార్లమెంట్ పరిధిలో తన అనుచరులే అభ్యర్థులుగా ఉంటారని సంజయ్..హుజురాబాద్ తన ఇలాకా..అక్కడ తన అనుచరులే బరిలో ఉంటారు..గెలిపించుకుని తీరుతానంటూ ఈటల హాట్ కామెంట్స్ చేసి చర్చకు తెరలేపారు.ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. ఇలా ఫస్ట్ ఫేజ్ ఎన్నికలు పూర్తయ్యాయో లేదో..మరోసారి వార్ ఆఫ్ వర్డ్స్ హీటెక్కిస్తున్నాయి. స్వయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ఆఫీస్ నుంచి రిలీజ్ అయిన ఒక ప్రెస్ నోట్తో..పాత వివాదం కొత్త రచ్చకు దారితీసినట్లు అయింది. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో బోణీ కొట్టిన బీజేపీ..బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ర్యాకం శ్రీనివాస్ 90 ఓట్లతో విజయం అంటూ కేంద్రమంత్రి బండిసంజయ్ ఆఫీస్ ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది.వరకు ఓకే. కానీ ఈటల రాజేందర్ బలపర్చిన అభ్యర్థి ర్యాకం సంపత్ ఓటమి అంటూ ఆ పత్రికా ప్రకటనలో ఉండటమే రాద్ధాంతం అవుతోంది. ఈ ప్రెస్ నోట్ హుజురాబాద్ బీజేపీలోనే కాదు రాష్ట్ర పార్టీలోనూ చర్చనీయాంశంగా మారింది. బీజేపీ బలపరిచిన అభ్యర్థి గెలిచాడు అంటే సరిపోయేది..ఈటల రాజేందర్ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయాడని పత్రిక ప్రకటన రిలీజ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని చర్చించుకుంటున్నారట కొందరు నేతలు.బండి సంజయ్ ఆఫీస్ నుంచి విడుదలైన పత్రిక ప్రకటనపై పరోక్షంగా ఎంపీ ఈటల రాజేందర్ రియాక్ట్ అయ్యారు.

మరింత మంట పుట్టించేలా..అవగాహన లేని వారు పెడుతున్న సోషల్ మీడియా పోస్టులపై పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఎన్నికలు ప్రజల్లో వారి వెనుకున్న నాయకుడు, పార్టీని చూసి అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారు.గెలిచిన తర్వాత ఐదు లక్షలు 10 లక్షలు ఇస్తాం..మా పార్టీకి రండి..మా పార్టీలో గెలిచినట్టు చెప్పుకోండి అని చిల్లర ప్రయత్నం కొనసాగుతోందన్నారు. ఎన్నికల ముందే తమకు ఫలానా నాయకుడి ఆశీర్వాదం ఉందని చెప్తే మంచిది కానీ..గెలిచిన తర్వాత ఆయన వెనక..ఈయన వెనక పోతామంటే..ప్రజలు విశ్వసించే అవకాశం ఉండదంటూ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు కాక పుట్టిస్తున్నాయి. వర్గ విభేదాలు పక్కన పెట్టండి..తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి అంటూ..ప్రధాని మోదీ తెలంగాణ ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేశారని ప్రచారం జరిగి రెండు రోజులు కూడా కాలేదు..అంతలోపే బండి, ఈటల ఎపిసోడ్లో పార్టీ క్యాడర్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందట. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినా ఇద్దరు కీలక నేతల తీరు మారదా అంటూ గుసగుసలాడుకుంటున్నారట. రాష్ట్ర అధ్యక్షుడు రామ్చందర్రావు కూడా బండి, ఈటల తీరుతో తల పట్టుకుంటున్నారట. ఇక అధిష్టానమే జోక్యం చేసుకుని ఇద్దరు నేతలకు సర్దిచెప్పి..కలిసి పనిచేసేలా చేయాలని కోరుకుంటున్నారట నేతలు.

## బిజెపి వర్కింగ్ ప్రసిడెంట్ నితిన్ నబిన్

**● పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 వెలుతురు:**

బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్ఠానం నితిన్ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్




అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

## ఆలయంలో దర్శన వేళల్లో మార్పులు

**- విశ్రాంతి వేళ ప్రత్యేక పూజలపై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 వెలుతురు:**

ఉత్తరప్రదేశ్లోని బృందావన్లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది బృందావన్లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది.




# భారీగా పెరిగిన ఫారెక్స్ నిల్వలు

**ముంబై, డిసెంబర్ 15, ( వెలుతురు)**

మన రూపాయి విలువ కొన్ని రోజులుగా ఆల్‌టైమ్ కనిష్టస్థాయి పడిపోయింది. 90 మార్కును తాకింది. దీంతో మన ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అయితే ఇదే సమయంలో మన ఫారెక్స్ నిల్వలు పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం, డిసెంబర్ 5తో పూర్తయిన వారంలో విదేశీ మారక నిల్వలు 1.033 బిలియన్ డాలర్ల వృద్ధితో 687.26 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్య కారణం బంగారం నిల్వలు 1.19 బిలియన్ డాలర్లు కలుపుకుని 106.98 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 151 మిలియన్ డాలర్లు క్షీణించి 556.88 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ నిల్వలు సెప్టెంబర్‌లోని చారిత్రక గరిష్ఠం 704.89 బిలియన్ డాలర్లకు సమీపంలో ఉండి, 11 నెలల దిగుమతులను పుదినపెట్టే స్థితిలో ఉన్నాయి.డిసెంబర్ 10న అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీలను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.5%-%3.75%కి నిర్ణయించడంతో ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి రేట్లు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ధర డిసెంబర్ 12 నాటికి ఔన్స్‌కు 4,338 డాలర్లకు చేరి ఏడు వారాల శిఖరాన్ని తాకింది. భారతదేశంలో డిసెంబర్ 13న 24 క్యారట్ బంగారం గ్రాముకు రూ.13,321కు ట్రేడైంది. రూపాయి మృదుత్వం, పెట్టుబడుల ఆకర్షణ కొనసాగడం ఈ ధరలకు మంచి మద్దతుగా నిలిచాయి.దేశీయ వెండి ధరలు వేగవంతమైన పునరుద్ధరణ చూపుతున్నాయి. డిసెంబర్ 13న గ్రాముకు రూ.204.10 (కిలోకు రూ.2,04,100)గా నమోదైంది. వారం క్రితం రూ.1.87 లక్షల నుంచి గణనీయ పెరుగుదల నమోదైంది. సౌర శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ రంగాల డిమాండ్, సరఫరా కొరతలు ఈ ర్యాలీకి కారణాలు.డాలర్‌తో పోలిస్తే రూపాయి 90 మార్క్‌ను దాటి 2025లో 5%కి అధికంగా క్షీణించి ఆసియా బలహీన కరెన్సీగా మారింది. ఇది దేశీయ లోహ ధరలను మరింత భారీగా చేస్తోంది. అయినప్పటికీ, ప్రపంచ ఆర్థిక అస్థిరతల్లో పెట్టుబడిదారులు ఈ లోహాలను సురక్షిత ఆస్తులుగా ఎంచుకుంటున్నారు.

# రాహుల్ పై సోషల్ మీడియాలో సెటైర్లు

**- గ్లోబల్ సమ్మిట్ కంటే మెస్సీనే ఎక్కువా అంటూ కామెంట్స్**



**హైదరాబాద్, డిసెంబర్ 15, ( వెలుతురు)**

తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులను ఆహ్వానించేందుకు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు డిసెంబర్ 8, 9వ తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ఈ సమ్మిట్‌కు దేశంలోని వ్యాపారులతోపాటు వివిధ దేశాల ప్రతినిధులు, వ్యాపారులు హాజరయ్యారు. కానీ కాంగ్రెస్‌అధికారంలో ఉన్న రాష్ట్రంలో జరుగుతున్న సమ్మిట్‌కు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మాత్రం రాలేదు. కానీ డిసెంబర్ 13న హైదరాబాద్‌కు వచ్చిన అర్జంటీనా ఫుట్‌బాల్ ప్లేయర్ జెస్సిని చూసేందుకు మాత్రం ప్రత్యేక విమానంలో ల్యాండ్ అయ్యారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశమైంది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాహుల్ గాంధీకి ప్రత్యేక ఆహ్వానాలు పంపినప్పటికీ, డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ఆయన ఒక్క రోజు కూడా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాల్సిన అవకాశాన్ని వదులుకున్నారు.అదే సమయంలో లియోనెల్ మెస్సీని కలవడానికి రాహుల్ ప్రత్యేక ఫ్లైట్‌తో హైదరాబాద్ చేరుకున్నారు. రాష్ట్ర పాలనా విజయాలకు ముందు వ్యక్తిగత ఆసక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం రాజకీయ వర్గాల్లో, సామాన్య ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ చర్య పార్టీ ఇమేజ్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఆరు నెలలుగా ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విషయంపై పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చ ప్రారంభమైన గంట వరకు లోక్‌సభలో రాహుల్ లేకపోవడం గమనార్హం. తర్వాత వచ్చి కొన్ని ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష బాధ్యతలకు సరిపోతుందా అనేది ప్రశ్న. ఇది ఆయన రాజకీయ జాగ్రత్తలపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి.మొత్తంగా రాహుల్ గాంధీ చర్యల్లో దృఢసంకల్పం, స్థిరత్వం కనిపించకపోవడం కాంగ్రెస్ భవిష్యత్తుకు సవాల్‌గా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతు, జాతీయ అంశాలపై పట్టుదల చూపకపోతే పార్టీ ఆకర్షణ క్షీణిస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ ట్రెండ్ కొనసాగితే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరింత కష్టమని పేర్కొంటున్నారు.

# రెస్ట్ మూడ్ లోకి జానారెడ్డి

**నల్గొండ, డిసెంబర్ 15, ( వెలుతురు)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత జానారెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో జానారెడ్డి ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆయన ఊసే మరిచిపోయినట్లు అనిపిస్తుంది. మొన్నటి ఎన్నికల్లో వారసులను రంగంలోకి దింపి తాను రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్న జానారెడ్డికి పెద్ద పదవి లభిస్తుందని భావించారు. తనకు రాజ్యసభకు పంపుతారని జానారెడ్డి బలంగా భావించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఆయనకు పదవి దక్కకపోవడంతో, కుమారులు రాజకీయంగా ఎదిగి రావడంతో ఇక జానారెడ్డి రాజకీయాలకు తనకు తానే ఫుల్ స్టాప్ పెట్టుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయిఏడాది క్రితం వరకూ అప్పుడప్పుడు పార్టీ సమావేశాలకు గాంధీభవన్ కు హాజరయ్యే జానారెడ్డి ఇటీవల కాలంలో అది కూడా లేదు. నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాత జానారెడ్డి తాను ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొన బోనని ప్రకటించారు. జానారెడ్డి వయసు 75 సంవత్సరాలు దాటడంతో ఇక రాజకీయంగా విశ్రాంతి తీసుకోవడమే మంచిదని ఆయన భావిస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయినప్పటికీ తనకు పార్టీ పదవులను అందించిన కాంగ్రెస్ పార్టీకి సేవలందించడానికి మాత్రం అప్పుడప్పుడు పనిచేస్తానని జానారెడ్డి గతంలో చెప్పారు.నాగార్జునసాగర్ నుంచి జానారెడ్డి 2009, 2014 ఎన్నికల్లో గెలిచారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా పనిచేశారు.జానారెడ్డి తాను రాజకీయంగా దూరమైనా, తన కుమారుడు రఘువీర్ రెడ్డిని పోటీకి దింపారు. అయితే ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయినా తనను కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గౌరవిస్తుందని ఆశించారు. రాజ్యసభ పదవి దక్కుతుందని నమ్మకం పెట్టుకున్నారు. కానీ కనుచూపు మేరలో అది సాధ్యమయ్యే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటికే రాజ్యసభ పదవులు ఖాళీ అయినా అనేక మంది ఆశావహులు పోటీలో ఉన్నారు. వారందరినీ కాదని, రెడ్డి సామాజికవర్గం నేత అయిన తనకు ఇచ్చే అవకాశం లేదని జానారెడ్డి ఫిక్స్ అయినట్లు కనపడుతుంది. ఏడు పదుల వయసు దాటినా హుషారుగా ఉండే జానారెడ్డిని కొందరు నేతలు అప్పుడప్పుడు వెళ్లి కలసి వస్తున్నారు. ఇటీవల కలిసిన నేతలతో ఇక రాజకీయంగా తనను ఎవరూ పట్టించుకోరని ఆయన ఆవేదన చెందినట్లు తెలిసింది.

# టార్గెట్ 160 దిశగా విజయ్ వ్యూహాలు

**చెన్నై, డిసెంబర్ 15, ( వెలుతురు)**



తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అందులోనూ ఇటీవల పార్టీని ఏర్పాటు చేసిన నటుడు విజయ్ మరింత స్పీడ్ పెంచారు. పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్ణయాల కోసం కమిటీలను నియామకం జరిగింది. తమిళనాట డీఎంకే పార్టీకి తానే ప్రత్యామ్నాయం అని నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎండీఎంకే పార్టీకి బలంగా ఉన్న కొంగు మండలం ప్రాంతంలో పాగా వేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.తమిళనాడులో 2026 తొలి త్రైమాసికంలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు కొద్ది నెలలే ఉండడంతో రాజకీయ పార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ముందుకు వెళుతున్నాయి. ఇప్పటిదాకా తమిళనాడులో డీఎంకే, ఏడిఎంకె పార్టీలే మార్చి.. మార్చి అధికారాన్ని సొంతం చేసుకుంటూ వస్తున్నాయి. ఇటీవల నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి ఈసారి ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గత మూడు నెలలుగా శని ఆదివారాలు ప్రజల్లోకి వెళ్లేందుకు వీకెండ్ టూర్ ఏర్పాటు చేసుకున్న విజయ్ ఆ దిశగా వరుస సభలు నిర్వహించారు. అయితే కరూర్ లో తొక్కిసలాటలు 41 మంది మృతి చెందడంతో సభలకు ఇచ్చే అనుమతి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. దీంతో టీవీకె పార్టీ స్పీడ్ కాస్త తగ్గింది..అయితే ప్రధాన పార్టీల నుంచి సీనియర్ లీడర్లను తమ వైపు తిప్పుకోవడంలో విజయ్ బాగా సక్సెస్ అయ్యారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అన్నాడీఎంకెలో సీనియర్ గా ఉన్న మాజీమంత్రి సెంగోట్టియన్, మరో సీనియర్ నేత నాంజల్ సంపత్ సహ పలువురు విజయ్ పార్టీలో చేరారు. ఎఐడీఎంకే నుంచి మరికొందరు సీనియర్ నేతలను పార్టీలోకి చేర్చుకునేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజల్లోకి వెళ్ళేందుకు మరింత వ్యూహాత్మకంగా విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.చెన్నైలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలు, కూటమి ఏర్పాటులో ఏఏ పార్టీ ఉండాలి అన్న అంశంపై నిర్ణయాలు.. ఎన్నికల మేనిఫెస్టో లో ఏ ఏ అంశాలు ఉండాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీలు వాటికి సంబంధించిన నివేదికలు సిద్ధం చేయనున్నాయి. విజయ్ సీఎం అభ్యర్థిగా అంగీకరించే పార్టీలతోనే పొత్తు ఉంటుందని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో తమ మేనిఫెస్టో లో ఉండాల్సిన అంశాల పై కమిటీ నివేదిక రూపొందించాలని విజయ్ సూచించినట్లు సమాచారం. ప్రచార కార్యక్రమాలు సభల విషయంలో అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. విజయ్ తమిళనాడులో డీఎంకే పార్టీకి కూడా సాధ్యం కానీ కొంగు మండలంలో పట్టు ఏడీఎంకే పార్టీకి ఉంది.. అలాంటి చోట పట్టు సాధించడం కోసం అక్కడ బలమైన నాయకుడు మాజీ సీఎం పలనీ స్వామి సామాజిక వర్గానికి చెందిన సెంగోటియన్ ను పార్టీలోకి చేర్చుకున్నారు విజయ్. సంస్థాగతంగా పార్టీ బలపడాలంటే పార్టీలో అనుభవం ఉన్న ఇలాంటి సీనియర్లు ఉండాలని భావించిన విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒక్కో సీనియర్ నేతను తన పార్టీలోకి చేర్చుకుని సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నారు. మరోవైపు ఏడిఎంకె బీజేపీ కోటమిలోకి విజయ్ ను తీసుకురావాలని ఆ రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నించినా అది కుదరలేదు. తీరా ఏడీఎంకెలోని బలమైన నేతలని తన వైపు లాక్కుని అన్నాడీఎంకే కి కోలుకోలేనీ దెబ్బ తగిలేలా చేస్తున్నారు.

# తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశం

**తిరుమల, డిసెంబర్ 15, ( వెలుతురు)**



దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. అప్పలాయగుంట ఆలయం వద్ద భక్తులకు సమాచారం తెలిసేలా సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికాలయాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధిత అధికారుల తో సమన్వయం చేసుకుని సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తిరుమల తరహాలో తిరుచానూరు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని చెప్పారు. కర్ణాటకలోని బెలగావి లో ఆలయం నిర్మాణం, బీహార్ లోని పాట్నాలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై ఆయా అధికారులతో సంప్రదించి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ధార్మిక ప్రచురణలకు సంబంధించి ఇదివరకే ముద్రించిన పుస్తకాల పంపిణీ విషయంలో తగు సూచనలు చేసేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టీటీడీ ప్రచురణల్లో బాగా డిమాండ్ ఉన్న పుస్తకాలను పాఠకుల అభిరుచి మేరకు పునర్ ముద్రణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన జేఈవోకు సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీ/ఎస్వో మురళీకృష్ణ, ఎఫ్ఏ/సీఏఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రంగంలోకి కేసీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 15, ( వెలుతురు)**



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక సమావేశంలో పాల్గొననున్నారు. డిసెంబర్ 19 జరిగే బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో.. కృష్ణా, గోదావరి జలాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం, పార్టీ సంస్థాగత నిర్ణయాలు, రాబోయే ప్రజా ఉద్యమాలపై కేసీఆర్ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రైతుల నీటి హక్కులపై బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధమవుతోన్న తరుణంలో ఈ సమావేశంలో కేసీఆర్ పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తారా.. లేక ఆయనే స్వయంగా రంగంలోకి దిగుతారా అనే విషయంపై స్పష్టత లేదు.బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు కీలక సమావేశంలో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 19న బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్రస్థాయి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో గులాబీ బాస్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు నుంచి ఈ సమావేశం జరగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో కొంత కాలం తర్వాత ఇలాంటి పార్టీ సమావేశాల్లో కేసీఆర్ పాల్గొనబోతున్నారు.కాగా, భారత్ రాష్ట్ర సమితి లెజిస్లేచర్ పార్టీ (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశంలో పలు అంశాలపై కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అందులో ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదీ జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరి గురించి, పార్టీ సంస్థాగత నిర్ణయాలు, కార్యచరణపై చర్చిస్తారు. అంతేకాకుండా రాబోయే ప్రజా ఉద్యమాలు, సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ వైఖరి ఏంటి, రాష్ట్రానికి అన్యాయం చేసేలా నిర్ణయాలు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే రైతుల నీటి హక్కులపై మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సమావేశం గురించి బీఆర్ఎస్ పార్టీ ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు.కాగా, ఆంధ్రప్రదేస్ ప్రభుత్వం పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ.. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ పక్కన పెట్టాల్సివచ్చింది. ఇప్పుడు పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం తెర మీదకు తీసుకొచ్చింది. దీనిపై కూడా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పేరును నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌గా మార్చి ఏపీ ప్రభుత్వం మళ్లీ అదే పని చేస్తోందని మంత్రి కేంద్ర జలశక్తి శాఖకు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ కొత్తగా చేపడుతున్న ప్రాజెక్టులపై తెలంగాణ.. కేంద్రానికి ఫిర్యాదు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నీటి హక్కులపై ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. అందులో భాగంగా రైతుల నీటి హక్కులపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేవలం పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసి వదిలేస్తారా.. లేక కేసీఆ స్వయంగా రంగంలోకి దిగుతారా అనే విషయంపై క్లారిటీ లేదు. ఒకవేళ కేసీఆర్ స్వయంగా ఉద్యమంలోకి దిగితే మాత్రం.. కాంగ్రెస్ ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఈ కేవైసీ చివరి 15 రోజులు

**హైదరాబాద్, డిసెంబర్ 15, ( వెలుతురు)**




రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ హెచ్చరిక జారీ చేసింది. రేషన్‌కార్డు దారులందరికీ ఈ-కేవైసీ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు ఈకేవైసీ పూర్తి చేయకుంటే రేషన్ కోటా నిలిపివేస్తామని ఇప్పటికే అధికారులు పలుమార్లు హెచ్చరించినా జనాలు నిర్లక్ష్యం వీడటం లేదు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి ఆప్‌డేట్ చేయించుకోవాలి. రేషన్ కార్డు సభ్యులు ఈ-కేవైసీ చేసుకుంటేనే రేషన్ అందిస్తామని, లేదంటే వారందరికీ రేషన్ ఆపివేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రేషన్ కార్డుల వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రెండేండ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా వినియోగదారులు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేసుకోవడం లేదు. ఈ క్రమంలో డిసెంబర్ 31వ తేదీలోపు మిగిలిన వారంతా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటన వెలువరించారు. ఈలోపు ఈకేవైసీ చేయించుకోని వారందరికీ రేషన్ కోటా ఉండదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఈ పరిణామం ఎలా ఉంటుందోనన్న ఆందోళన అటు రేషన్ డీలర్లు, ఇటు జనాలకు మొదలైంది. దీంతో డిసెంబర్ 31 వరకు ముగింపు గడువు కాకుండా మరింత పెంచాలని రేషన్ కార్డుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు కొందరివి నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ-పాస్ యంత్రంలో నమోదు కాకుంటే తమ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు.మరోవైపు రాష్ట్రంలో ఇటీవల మంజూరు చేసిన రేషన్‌కార్డుదారులకు ఇంకా సంక్షేమ పథకాలను మంజూరు చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యంతో పాటు వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత కరెంట్ అందిస్తున్నారు. అయితే కొత్త కార్డులు పొందిన వారికి మాత్రం ఈ పథకాలు అందడం లేదు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించేలా చూడాలని కోరుతున్నారు.

వెలుతురు

cinema

# బాలీవుడ్ వైపు కాంతారా..కాంత చూపు



కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని




తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్టిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.




# శ్రీవారిని దర్శించుకున్న రాహుల సిప్లిగంజ్ దంపతులు

తిరుమల శ్రీవారిని గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.



# ప్రధాని మోదీ కోసం 'అఖండ 2' స్పెషల్ షో.. బోయపాటి శ్రీను

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 15 :**

అఖండ' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత, దానికి సీక్వెల్ గా నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలిసి చేసిన సినిమా 'అఖండ 2: తాండవం'. 14 రీల్స్ బ్యానర్ పై రూపొందిన ఈ పాన్ ఇండియా మూవీ ఇటీవలే థియేటర్లలో రిలీజైంది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "అందరూ మహానుభావులు కాలేరు. శివుడు ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదు అంటారు. ఒక పని కొరకు భగవంతుడు కొంతమందిని ఎంచుకుంటాడు. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. అఖండ 2 సినిమా విడుదలై ఇంత విజయవంతంగా ప్రదర్శించబడుతున్నందుకు మా తెలుగు ప్రేక్షక దేవుళ్లకే కాదు, యావత్ భారతదేశపు ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.ఏ ఉద్దేశ్యంతో ఈ సినిమా తీశామో.. ఆ ఉద్దేశాన్ని మీరు పాటించాలి 'అఖండ సినిమా చూసి, సనాతన హైందవ ధర్మం మీసం మెలేసిందని అందరూ అంటున్నారు. మంత్రోచ్ఛారణ, వేదం, మన భారతదేశపు మూలాలు, మన ధర్మం, మన గర్వం, మన తేజస్సు కలగలిపిన సినిమా 'అఖండ 2' అని ఆబాలగోపాలం అంటున్నారు. ఇంత అద్భుతమైన సినిమా ఇచ్చారని ఆంధ్రా తెలంగాణే కాదు.. ప్రపంచం మొత్తం కోడైకూస్తోంది. ఈ సినిమాలో ఒక్కో డైలాగ్ ఒక్కో ఆణిముత్యం.. ప్రతి సీను ఒక ఉద్వేగం, ఒక ఉద్రేకం, ఒక ఉత్తేజ ప్రకంపనం అంటున్నారు"అని అన్నారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. త్వరలో ఢిల్లీలో 'అఖండ 2' సినిమా ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 'అఖండ 2' షోను ప్రధాని మోదీ కూడా చూడబోతున్నారని తెలిపారు.



# ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్జబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.



# కమలానికి కొత్త సారధి నితిన్ నబిన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 15, ( వెలుతురు)**
నితీష్ కుమార్ ప్రభుత్వంలో పిడబ్ల్యుడి మంత్రిగా ఉన్న నితిన్ నబిన్ సిన్హాను తన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది. ఆయన ఐదవసారి బంకిపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన మొదటిసారి 2021లో నితీష్ కుమార్ మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఎంత ఆస్తిని కలిగి ఉన్నారో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు.2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై నితిన్ నవీన్ గెలిచారు. ఆయన తన అఫిడవిట్‌లో తన వయస్సు 45 సంవత్సరాలు అని పేర్కొన్నారు. ఆయన 12వ తరగతి పాస్ అయ్యారు. నబిన్ 1996లో మెట్రిక్యులేషన్, 1998లో ఇంటర్మీడియట్ డిగ్రీ ఉత్తీర్ణుడయ్యాడని పేర్కొన్నాడు. అతను తన ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యను దేశ రాజధాని ఢిల్లీలో పూర్తి చేశాడు. అతను 1996లో సెయింట్ మైఖేల్స్ స్కూల్ నుండి తన ఉన్నత పాఠశాలను, 1998లో %జూఖవీ% పబ్లిక్ స్కూల్ నుండి తన 12వ తరగతిని పూర్తి చేశాడు.నితిన్ నబిన్ మొత్తం ఆస్తులు రూ 3.10 కోట్లు, అప్పులు రూ. 56.7. కోట్లు. ఆయన దగ్గర రూ. 35,000 నగదు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయనకు వివిధ



బ్యాంకుల్లో ఏడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. వీటిలో మొదటి బ్యాంకు ఖాతాలో రూ. 90,000, రెండవ బ్యాంకు ఖాతాలో రూ. 7 లక్షలు, మూడవ బ్యాంకు ఖాతాలో రూ. 12 లక్షలు, నాల్గవ బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు, ఐదవ బ్యాంకు ఖాతాలో రూ. 5 లక్షలు, ఆరవ బ్యాంకు ఖాతాలో రూ. 5 లక్షలు, ఏడవ బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు ఉన్నాయి. అదనంగా,ఆయనకు రెండు వాహనాలు ఉన్నాయి. రూ. 13 లక్షల రూపాయలు విలువైన స్కార్పియో, 25 లక్షల రూపాయలు విలువైన ఇన్నోవా క్రిస్టా. ఆయనకు నగలు కూడా ఉన్నాయి. అఫిడవిట్ ప్రకారం, నితిన్ నబిన్ కు రూ 76,000 విలువైన బంగారు గొలుసు, రూ. 64,000 విలువైన బంగారు ఉంగరం ఉన్నాయి.నితిన్ నబిన్ పాట్నాలో జన్మించాడు. అతని తండ్రి నవీన్ కిషోర్ ప్రసాద్ సిన్హా ప్రముఖ బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే. రాజకీయాల్లోకి రాకముందు, నితిన్ నబిన్ భారతీయ యువ మోర్చాలో చురుకుగా ఉండేవాడు. 2006లో పాట్నా వెస్ట్ నుండి తన మొదటి ఉప ఎన్నికలో విజయం సాధించాడు. తదనంతరం, 2010, 2015, 2020, 2025 అసెంబ్లీ ఎన్నికలలో బంకిపూర్ స్థానాన్ని గెలుచుకున్నాడు. 2025లో నితిన్ నబిన్ 98,299 ఓట్లను సాధించి, %=జీణ% కి చెందిన రేఖ కుమారిని 51,936 ఓట్లతో ఓడించాడు. అతను బీహార్ ప్రభుత్వంలో రెండుసార్లు కేబినెట్ మంత్రిత్వ శాఖలను నిర్వహించాడు. పార్టీ అధ్యక్షుడిని అధికారికంగా ఆ పదవిని చేపట్టే ముందు తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించే సంప్రదాయం బీజేపీకి ఉంది. అందువల్ల, నితిన్ నబిన్ బీజేపీ తదుపరి అధ్యక్షుడవుతారని భావిస్తున్నారు.

# తిరుమలలో పటిష్టంగా వైకుంఠద్వార దర్శనాలు

## ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ నాయుడు

**తిరుమల,డిసెంబర్ 15( వెలుతురు):**
తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం అని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం అన్నారు. ఇటీవల




రూ.9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో తితిదే గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించాం. మంగళవారం తితిదే పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం అని బీఆర్ నాయుడు తెలిపారు. ఇదిలావుంటే బోర్డు సభ్యులు శాంతారం, నరేష్ కుమార్‌లతో కలిసి తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-2 ను పరిశీలించారు. ఈ సందర్భంగా లాకర్ల జారీ కేంద్రం, కళ్యాణకట్ట, అన్నప్రసాద విభాగాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. గత వైకుంఠ ఏకాదశి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, అయితే సాధారణ భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో (రిసెప్షన్) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుంచి కూతురు సర్పంచ్

**- బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్**

**జనగామ,డిసెంబరు15( వెలుతురు):**
రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలకడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమార్తె గెలుపొందడం విశేషం.

# సర్పంచ్‌గా 140 ఓట్లతో గెలుపు

**- వార్డు మెంబర్‌గా ఏకగ్రీవం**

**- ఉప్పుమడుగులో కొత్తకొంత రోజా రికార్డు**

**జగిత్యాల,డిసెంబరు15( వెలుతురు):**
రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్‌గా, వార్డు మెంబర్‌గా ఓ మహిళ విజయం సాధించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు సర్పంచ్‌గా, ఆరో వార్డు సభ్యురాలిగా కొత్తకొండ రోజా నవీన్ పోటీచేశారు. ఆరో వార్డుకు నామినేషన్లు రాకపోవడంతో రోజా ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆమె ఏకగ్రీవమయ్యారు. మరోవైపు ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రోజా సర్పంచ్‌గానూ గెలుపొందారు. తన సమీప అభ్యర్థిపై 140 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. దీంతో అటు వార్డు మెంబర్‌గా, ఇటు సర్పంచిగా ఎన్నికై డబుల్ విక్టరీ సొంతం చేసుకున్నారు. అయితే ఆమె వార్డు మెంబర్ పదవికి రాజీనామా చేయనున్నారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్తా, మామలతో కోడళ్లు సవాల్ విసిరి విజయం సాధించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్‌నగర్ సర్పంచ్ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వు అయింది. సర్పంచ్ స్థానానికి ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, కోడలు నామినేషన్ వేయగా, కొడుకు తాళ్లపెల్లి శ్రీరామ్‌గౌడ్ విత్‌డ్రా చేసుకున్నారు. కోడలు తాళ్లపెల్లి రాధిక మాత్రం ఉపసంహరించుకోలేదు. బరిలో మామ తాళ్లపల్లి సత్యనారాయణగౌడ్, కోడలు రాధిక నిలిచారు. ఆదివారం ఎన్నికల్లో మామపై రాధిక 14 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్‌శ్యాందాస్‌నగర్ గ్రామ సర్పంచ్ స్థానానికి అత్తాకోడళ్లు పోటీపడ్డారు. అత్త సూర నర్సమ్మపై కోడలు సూర రమ 18 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గ్రామంలో మొత్తం 1906 ఓట్లు పోలవగా, సూర రమకు 874, సూర నర్సమ్మకు 856 ఓట్లు పోలయ్యాయి.

# తిరుమలలో చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**- సౌకర్యాలపై భక్తులతో ఆరా**



**తిరుమల,డిసెంబరు15( వెలుతురు):**
తిరుమలలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో చైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా ఆంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

# వేధింపులపై కమిటీతో విచారణ

**- మహిళా వర్సిటీ ప్రిన్సిపల్ వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్ 15( వెలుతురు):**
కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల వ్యవహారం




కలకలం రేపింది. అయితే ఈ ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు.మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు ఇప్పటికే సమాచారం అందించారని.. వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవని అన్నారు. లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు ఎవరో తెలియదని చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు. యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని కోరారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com